neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 25 గురువారం జూన్ 2026 సంపుటి : 22 సంచిక :284 పేజీలు 12 వెల : 5/-

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి -గోదావరిఖని ఏసీపీ మడత రమేష్

-మాదకద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు

**నీలగిరి వార్త::**

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి,ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సూచించారు.జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా,జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీఎవ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియపై... అప్రమత్తం కండి...

- నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం
- పార్టీకోసం పనిచేయని వారిని వదులుకుంటాం
- బాధ్యత లేని నాయకులను తప్పించడానికి వెనకాడం
- సర్‌తో బిజెపి రాజకీయ కుట్రలకు తెరతీస్తోంది
- జూమ్ మీటింగ్‌లో సిఎం రేవంత్ ఘాటు హెచ్చరిక



**హైదరాబాద్,జూన్24నీలగిరి వార్త**

ఎస్ఐఆర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో గురువారం నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ పక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండ కూడదని, దేశవ్యాప్తంగా భాజపా రాజ కీయ వ్యూహాలను గమనించాల్సిన అవ సరం ఉందన్నారు. అయితే సర్ విష యంలో సీరియస్‌గా లేకపోవడం పట్ల పలువురు ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని ఆగ్రహం చెందారు సర్ పేరిట బీజేపీ కుట్ర చేస్తోందని.. అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. ఎమ్మెల్యేలు



## మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి,జూన్24నీలగిరి వార్త:**

మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం దర్శించుకున్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అష్టోత్తరాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండ ఎగువన కొలువైన శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. పానకాల స్వామి వారికి పట్టువస్త్రాలతోపాటు పానకం నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు మంగళవాద్యాలతో స్వాగతం పలికారు.

# అవనిగడ్డలో లోకేశ్ పర్యటన

ఘనంగా స్వాగతించిన స్థానిక నేతలు

మోపిదేవిలో ప్రత్యేక పూజలు

కొక్కిలిగడ్డ జడ్పీ పాఠశాల నేతన భవనానికి ప్రారంభం



**మచిలీపట్టణం,జూన్24నీలగిరి వార్త:**

అవనిగడ్డ నియోజకవర్గంలో మంత్రి నారా లోకేశ్ పర్యటించారు. కొక్కిలిగడ్డ నుంచి మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న మంత్రి.. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకునే ముందు గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. 'బాగున్నారా' అంటూ కరచాలనం చేశారు. 'లోకేశ్ అన్నా' అంటూ ప్రేమతో మంత్రిని స్థానిక ప్రజానీకం పలకరించింది.
అనంతరం, వేద ఆశీర్వచనాలతో లోకేశ్‌కు దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి.. స్వామివారి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ఫొటో, లడ్డూ ప్రసాదాన్ని అందించి లోకేశ్‌ను అధికారులు సత్కరించారు. లోకేశ్ వెంట ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత దర్శించుకున్నారు. అనంతరం మోపిదేవిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. పెదప్రోలులో మంత్రికి మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

...మిగతా 2 లో...

# పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో సరికొత్త అధ్యాయం...

జొన్నగిరిలో బంగారంగని ప్రాజెక్టుకు శ్రీకారం

ప్రైవేట్ రంగంలో బంగారం గనుల తవ్వకం ప్రారంభం

తొలి ఏడాదిలో 400 కిలోల బంగారం ఉత్పత్తి లక్ష్యం

సుమారు 700మందికి ఉద్యోగావకాశాలు

రాయలసీమ అభివృద్ధికి కీలకమని ప్రకటించిన చంద్రబాబు



**కర్నూలు,జూన్24నీలగిరి వార్త:**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో బంగారంగని ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రారంభించారు.

...మిగతా 2 లో...



మిగతా 12 లో

## గట్టు లక్ష్మీనరసింహస్వామి సేవలో జగన్

**పులివెందుల,జూన్24(నీలగిరి వార్త):**

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పులివెందుల పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా వైఎస్ జగన్.. వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్.. గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకోగానే అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



## ఆడుదాం ఆంధ్రాలో వందకోట్ల దుర్వినియోగం

విచారణలఃో అన్ని విషయాలు బయటపెడతాం

గామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడలకు ప్రోత్సాహం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి.

**అమరావతి,జూన్ 24నీలగిరి వార్త**

ఆడుదాం ఆంధ్రా' అక్రమాలపై విజిలెన్స్ నివేదిక త్వరలోనే బయటకు వస్తుందని క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. రూ.100 కోట్లకుపైగా ఇందులో అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయన్న ఆయన.. తప్పు చేసిన వారు తప్పించుకోలేరన్నారు.

...మిగతా 2 లో...




## చంద్రబాబు జేబు సంస్థగా పోలీస్ వ్యవస్థ

సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు

పోలీసుల తీరుకు నిరసనగా వచ్చేనెల 29న పాదయాత్ర

మీడియా సమావేశంలో అంబటి రాంబాబు

**గుంటూరు,జూన్24(నీలగిరి వార్త**

ఏపీలో పోలీసు వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన ఆరోపణలు చేశారు.

...మిగతా 2 లో...

# సర్ ప్రక్రియపై...అప్రమత్తం కండి...

మొదటిపేజీ తరువాయి

తనకి ఒక నియోజకవర్గం కేటాయిస్తే వెళ్లి పనిచేస్తానని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎమ్మెల్యేలు తీరు మారితే ఒకే అని.. వారం రోజుల్లో తీరు మారకపోతే ఎమ్మెల్యేల స్థానంలో యాక్టివ్‌గా ఉన్న మరోవ్యక్తిని ఇన్‌ఛార్జిగా నియమిస్తామని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వాళ్లు పార్టీకి అవసరం లేదని తేల్చిచెప్పారు. సర్ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. పార్టీలో ఏ పదవిలో ఉన్నా సర్ విషయంలో గ్రౌండ్ లెవల్‌కు వెళ్లి పనిచేయాల్సిందే అని అన్నారు. 'ఎవరెవరు పని చేయడం లేదో నా దగ్గర రిపోర్ట్ ఉంది. పద్ధతి మార్చుకోకపోతే వచ్చే మీటింగ్‌లో పేర్లు చెప్పాల్సి వస్తుంది. పేర్లు చెప్పించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని.. పనిచేయకపోతే ఇన్‌ఛార్జి మంత్రులను కూడా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల నిర్వహణ విషయంలో జరిగిన పరిణామాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తమకు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాద ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరిగే ప్రమాదం ఉందని, ప్రతి అర్హత కలిగిన ఓటు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పని చేయాలని సూచించారు. సర్ పక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. ఈ విషయంలో చాలా మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా తీరు మారాలని సూచించారు. ప్రతి ఓటునూ కాపాడుకోవాలని ఆదేశించారు. లౌకికవాదుల ఓట్ల తొలగింపు కుట్ర జరుగుతోందన్నారు. గద్వాల, మల్కాజిగిరి, భువనగిరి, నిజామాబాద్‌లో వీక్‌గా ఉన్నామని చెప్పారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండడం సబబు కాదని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఓటు హక్కు రాజకీయాల కోసం మాత్రమే కాదని మీనాక్షి నటరాజన్ అన్నారు. జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. మనిషికి



ఆక్సిజన్ ఎంత అవసరమో ఓటు హక్కు అంతే అవసరమన్నారు. ఓటు అనేది ప్రతి మనిషికి సోషల్ స్టేటస్ అని చెప్పుకొచ్చారు. ఎంతో కష్టపడితే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఓటు హక్కు వచ్చిందని తెలిపారు. ఓటు హక్కును కాపాడవలసిన బాధ్యత అందరిది అని మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. జూమ్ మీటింగ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో సరికొత్త అధ్యాయం...

మొదటిపేజీ తరువాయి

. అనంతరం రెండో యూనిట్ నిర్మా ణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్ర మంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్ తదితరులు పాల్గొన్నారు. జొన్నగిరి ప్రాజెక్టుకు జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దక్కన్ గోల్డ్‌మైన్స్ లిమిటెడ్ సంస్థలు ఇప్పటి వరకు రూ.405 కోట్లు వెచ్చించాయి. ప్రయోగాత్మకంగా చేసిన ఉత్పత్తి పక్రియ విజయవంతం కావడంతో వాణిజ్య పరంగా బంగారం ఉత్పత్తి చేసే పక్రియను సీఎం ప్రారంభించారు. ప్రైవేటు రంగంలో బంగారం గనుల తవ్వకం, ఉత్పత్తి చేసే పక్రియ ప్రారం భం కావడం దేశంలోనే ఇది మొట్ట మొదటిసారి. ప్రపంచంలో బంగారం గనులు, ఉత్పత్తి కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో ఒకటిగా జొన్నగిరికి అంతర్జాతీయ గుర్తింపు లభించనుంది. ఏటా రెండు టన్నుల బంగారాన్ని ఉత్పత్తి చేసేలా జియోమైసూర్ సంస్థ ప్రణాళికలు రచించింది. ఇక్కడ 700 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఉత్పత్తి చేసిన బంగారం విలువపై నాలుగుశాతం రాయల్టీ లభించనుంది. తొలి ఏడాది 400 కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేయనున్న నేపథ్యంలో సుమారు రూ.57 కోట్లు రాయల్టీ రూపంలో ప్రభు త్వానికి ఆదాయం సమకూరనుంది. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కర్నూల్ జిల్లాలో ఇతర అభివృద్ధి కార్యక్ర మాల్లోనూ పాల్గొన్నారు. జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్ ఏపీ ఆర్థికాభివృద్ధిని పరుగులు పెట్టించడంలో అత్యంత కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మైనింగ్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు, స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఏపీలో పారిశ్రామిక




వృద్ధికి, మైనింగ్ రంగానికి ఈ ప్రాజెక్ట్ ఒక కొత్త దిక్సూచిగా మారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనుంది. జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ పారిశ్రా మిక రంగానికి గేమ్ ఛేంజర్‌గా మారబో తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పెట్టుబడులు, ఉత్పత్తి లక్ష్యాలు, ప్రత్యే కతల వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఏడాదికి 400 కేజీల బంగారు ఉత్పత్తితో మైనింగ్ ప్రారంభం కానుంది. తదుపరి కాలంలో దీనిని ఏడాదికి 900 కేజీలకు పెంచుతారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలోకి వచ్చాక ఏడాదికి ఏకంగా 2 టన్నుల బంగారం ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానికులకు కేవలం ఉపాధి కల్పించడమే కాకుండా, వారిని నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నారు. మైనింగ్ జరిగే ప్రాం తంలో వాడే అత్యంత భారీ వాహనాలను సురక్షితంగా నడిపేందుకు వీలుగా 'సిమ్యులేటర్ యంత్రాల' సహాయంతో స్థానిక మహిళలకు, యువతకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణా కేంద్రాన్ని సీఎం చంద్రబాబు స్వయంగా సందర్శించి, అభినందించారు. అనంతరం సీఎం చంద్రబాబు జెండా ఊపి ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ వాహనాలను ప్రారంభించారు.

# ఆడుదాం ఆంధ్రాలో వందకోట్ల దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి

డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ అమల్లో సూక్ష్మ లోపాలు కూడా లేవని తేల్చి చెప్పారు. క్రీడల కోటాలో 3శాతం రిజర్వేషన్లు కల్పించడం వల్ల .. గత రెండేళ్లలో 800 మందికి పైగా ఉద్యోగాలు సాధించారన్నారు. ఖేలో ఇండియా పథకం నిధులు రూ.75 కోట్లతో రాష్ట్రంలో మైదానాలను అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రెండేళ్లలో క్రీడలు, యువజన రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడలకు ప్రోత్సాహం అందించాం. సీఎం చంద్రబాబు సారధ్యంలో యువత, క్రీడాకారుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడిందని అన్నారు రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో క్రీడాలు యువజన సేవల అభివృద్ధికి విశేష ప్రన పత్రికా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన క్రీడా వ్యవస్థను పునరుద్ధరించి, మౌలిక వసతుల కల్పన, క్రీడాకారుల ప్రోత్సాహం, యువత సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టిందన్నారు. విజయనగరం విజ్జీ స్టేడియం, తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాల యంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పూర్తిచేసి ప్రారంభించామని తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద రూ.75 కోట్లతో విజయవాడ, కుప్పం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, గుంటూరులో ఆధునిక క్రీడా మౌలిక వసతుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు రూ.5.60 కోట్ల నగదు ప్రోత్సాహకాలు అందించగా, వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 429 మంది




క్రీడాకారులకు రూ.19 కోట్ల ప్రోత్సాహకాలు అందించినట్లు చెప్పారు. క్రీడాకారుల ఉద్యోగ రిజర్వేషక్రీడా వికాస కేంద్రాల నిర్మాణం చేపట్టామని, ఇప్పటివరకు 46 కేంద్రాలు పూర్తయ్యాయని, మరో 91 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లు, పారా బ్యాడ్మింటన్, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ వంటి పలు జా క్రీడాకారులను గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 31 క్రీడా విభాగాల్లో లీగ్ పోటీలను నిర్వహిస్తున్నామని, విశాఖపట్నం,కాకినాడ, తిరుపతిలో మూతపడిన క్రీడా అకాడమీలను తిరిగి ప్రారంభించి 13 క్రీడా విభాగాల్లో శిక్షణ అందిస్తున్నామని వెల్లడించారు.యువజన సేవల విభాగం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉత్సవాలు, వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్, వ్యక్తిత్వ వికాసం కెరీర్ కౌన్సెలింగ్ ప్రయోజనం చేకూర్చినట్లు మంత్రి వివరించారు. ఆంధ్ర యువ సంకల్ప్ 2025 కార్యక్రమం ద్వారా యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించే వినూత్న ప్రయత్నం చేపట్టామని చెప్పారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, సైబర్ నేరాలు, మహిళల భద్రత వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా 593 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, 2,820 యువజన క్లబ్‌లను ఏర్పాటు చేసి యువతలో నాయకత్వ లక్షణాలు, స్వచ్ఛంద సేవా భావాన్ని పెంపొందించామని వివరించారు. రక్తదాన శిబిరాలు, ఆరోగ్య పరీక్షలు, జాతీయ యువజన దినోత్సవం, యువజన ఉత్సవాల ద్వారా యువతను సామాజిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేశామని తెలిపారు. క్రీడలు మరియు యువజన అభివృద్ధి ద్వారా రాష్ట్ర యువతకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో యువజన సంక్షేమం, క్రీడలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి పాల్గొన్నారు. అనంతరం 2026 ఆంధ్రా యువసంకల్ప్ 2ని 26 కరపత్రాన్ని విడుదల చేశారు.

# అవనిగడ్డలో లోకేశ్ పర్యటన

మొదటిపేజీ తరువాయి

మోపిదేవి మండలంలో ఆధునీకరించిన కొక్కిలిగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో గ్రామస్తులకు మంత్రి అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ అశోక్ బాబు పాల్గొన్నారు. లోకేశ్ పర్యటన సందర్భంగా పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ప్రతిఒక్కరికీ అభివాదం చేస్తూ మంత్రి ముందుకు సాగారు.

# గట్టు లక్ష్మీనరసింహస్వామి సేవలో జగన్

మొదటిపేజీ తరువాయి

అనంతరం, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. కలశ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, ఆలయంలో స్వామివారికి నిర్వహిస్తున్న సుదర్శన హోమంలోనూ పాల్గొన్నారు. ఆలయ కార్యక్రమం అనంతరం సమీపంలోని బండలాగుడు మైదానానికి చేరుకుని రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను, నిర్వాహకులను అభినందించనున్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఓబుళరెడ్డి శ్రీరామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

# చంద్రబాబు జేబు సంస్థగా పోలీస్ వ్యవస్థ

మొదటిపేజీ తరువాయి

సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు. ఏ తప్పు చేయకపోయినా తనను అరెస్ట్ చేశారంటూ మండిపడ్డారు. 18 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉంచారు. వచ్చే నెల 29న వినతి పాదయాత్ర చేస్తా అని అంబటి ప్రకటించారు. అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ..'కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఒత్తిడితోనే నాపై కేసులు నమోదు చేశారు. నా ఇంటిపై దాడి చేయడమే కాకుండా నాపై అక్రమంగా రెండు కేసులు పెట్టారు. నన్ను జైలులో ఉంచారు. రెండు కేసుల్లో ఏడేళ్ళ లోపు శిక్ష పడే సెక్షన్లే పెట్టారు. ఈ కేసులో ఇద్దరు సీఐలు, ఒక ఎస్ఐకి హైకోర్టు.. కోర్టు ధిక్కరణ కింద నోటీసులు ఇచ్చింది. వంశీధర్ అనే సీఐ, మధు అనే ఎస్ఐ ఇల్లీగల్‌గా నన్ను లోపలేశారు. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లుకి హైకోర్టు నోటీస్ ఇచ్చింది. ఈ ముగ్గురు పోలీసులను కేంద్ర మంత్రి పెమ్మసాని పురిగొల్పి నన్ను అరెస్ట్ చేయించారు. డీజీపీ, ఐజీ, ఎస్పీ, డిఎస్పీలకు చెబుతున్నాను. నా ఇంటిపై దాడి చేసిన వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. అందుకే వచ్చే నెల 29వ తేదీన వినతి పాదయాత్ర చేస్తున్నాను. పోలీస్ వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా కొనసాగుతుంది. సాయికృష్ణ అంశంపై మేము పోరాడటానికి కారణం వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయనే. కృష్ణలంక పోలీస్ స్టేషన్లో ఏడాది సీసీటీవీ ఫుటేజ్ మాయం చేశారు. ఏడాది నుండి పీఎస్‌లో నేరాలు జరుగుతున్నాయి. ఐజీ రవి ప్రకాష్ ఆధ్వర్యంలోనే సాక్ష్యాధారాలు మాయం చేశారు. సీఐ నాగరాజుతో బేరసారలాడారు. ఏ పోలీస్ పేరు చెప్పవద్దని సీఐ నాగరాజును బతిమలాడారు. ఏ తప్పు చేయకపోయినా నన్ను అరెస్టు చేసి జైలులో వేశారు. కానీ, సీఐ నాగరాజును లాకప్‌లో ఎందుకు వేయలేదు?. పోలీ సులు ప్రజలను కాపాడలేరు. సీఎం, హోంమంత్రి విఫలమయ్యారు. పవన్ కల్యాణ్.. నాగరాజును జిందాబాద్ అంటారేంటి ఆయనకు సిగ్గు అనిపించడం లేదా?. పవన్ కల్యాణ్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# హైకోర్టులో పిల్ దాఖలు...సిట్ దర్యాప్తుపై ప్రభుత్వ వివరణ

## విచారణ జూలై 6కు వాయిదా వేసిన కోర్టు

అమరావతి,జూన్24నీలగిరి వార్త

విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ కేసు ఆంధ్రప్రదేశ్ రాజకీయ, పోలీస్ వర్గాల్లో సంచలనంగా మారింది. దర్యాప్తులో అసలు న ఇజాలు వెలికి రావడం లేదు. అసలు సాయికృష్ణ ఏమయ్యాడనే దానికి సమాధానం దొరకడం లేదు. ఈ కేసు విచారణను కేంద్ర దర్యాప్తు సంస్థకి అప్పగించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసు విచారణ సందర్భంగా ఏపీ ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టుకు దర్యాప్తు పురోగతిని వివరించారు. ఈ కేసు సమగ్ర దర్యాప్తు కోసం ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఏజీ ధర్మాసనానికి తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు పారదర్శకంగా, సక్రమంగా సాగేందుకు ప్రభుత్వం అన్నిరకాల కఠిన చర్యలు తీసుకుందని ఏజీ వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కృష్ణలంక సీఐ నాగరాజును ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారని, బుధవారం ఆయనను కోర్టు ముందు హాజరుపరుస్తామని ఏజీ హైకోర్టుకు స్పష్టం చేశారు. అడ్వొకేట్ జనరల్ వాదనలు విన్న న్యాయస్థానం.. సిట్ దర్యాప్తు ఎలా సాగుతుందో, నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో, ఏం చేస్తారో వేచి చూద్దామని వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను జులై 6వ తేదీకి వాయిదా వేసింది. సిట్ విచారణలో సీఐ నాగరాజు నోరు విప్పని నేపథ్యంలో, ఆయన అరెస్ట్ కావడం, కోర్టు ముందు హాజరు పరుస్తుండటంతో ఈ కేసులో మరిన్ని సంచలన నిజాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

# వైకాపా హయాంలోనే పోలవరం కట్టల మట్టి లూటీ

## విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఆరోపణలు

విజయవాడ,జూన్24(నీలగిరి వార్త

వైకాపా హయాంలోనే పోలవరం కట్టల మట్టి లూటీ జరిగిందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఆరోపించారు. అప్పటి అక్రమాలకు సంబంధించిన ఫొటోలను చూపిస్తూ.. కట్టు కథనాలతో సాక్షిపప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఫేక్ నాయకులు, ఫేక్ పార్టీ చేసే ఫేక్ ప్రచారంతో అడ్డంగా దొరికిపోయారన్నారు. ఇప్పటికైనా ప్రజలకు వాస్తవాలను చెప్పాలని డిమాండ్ చేశారు. పోలవరం కుడి కాలువ కింద 2 కోట్ల క్యూబిక్ మీటర్ల మట్టి దోచేశారనటానికి తన దగ్గర ఆధారాలు ఉన్నాయన్న కేశినేని చిన్ని.. దమ్ముంటే సీబీఐ, ఈడీ విచారణకు వైకాపా నేతలు సిద్ధపడాలని సవాల్ చేశారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం నాణ్యమైన విత్తనాలతో సమృద్ధి పంటలకు బాటలు :

### పీఏసీఎస్ ఛైర్మన్ డా. దుదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విత్తన మేళా కార్యక్రమం కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకుల గ్రామ రైతు వేదికలో మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండమల్లేపల్లి పీఏసీఎస్ ఛైర్మన్ డా. దుదిపాల వేణుధర్ రెడ్డి విత్తన మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు రైతు భరోసా, సాగునీటి సౌకర్యాలు, విద్యుత్ సరఫరా, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతు వేదికల ద్వారా ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. రైతులు దళారుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో అందిస్తున్న నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని, రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డా. దుదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఏఈఓలు, చుట్టుపక్క గ్రామాల రైతులు, పరిసర గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడికి ఘన సన్మానం

### ఘనంగా సన్మానించిన కట్టకొమ్ముతండా నాయకులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మాజీ జెడ్పీటీసీ మారుపాకుల సురేష్ గౌడ్ నూతనంగా నియమితులైన సందర్భంగా, ఆయనను కట్టకొమ్ముతండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కట్టకొమ్ముతండాకు చెందిన నాయకులు సురేష్ గౌడ్ ని శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలను అందజేసి తమ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. పార్టీ బలోపేతం కోసం సురేష్ గౌడ్ గతంలో చేసిన కృషిని, ఆయనకున్న అనుభవాన్ని ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు. ఆయన నాయకత్వంలో దేవరకొండ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ఆయన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని, అందరిని కలుపుకొని పార్టీని ముందుకు తీసుకెళ్తానని సురేష్ గౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో కట్టకొమ్ముతండా ఉప సర్పంచ్ సభావాత్ లక్ష్మి గోవింద నాయక్, మాజీ సర్పంచ్ నేనావత్ శివయ్య, మాజీ ఉపసర్పంచ్ మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నేనావత్ భాస్కర్, సభావట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# చిలువేరు కాశీనాథ్ ను సన్మానించిన అయ్యప్ప స్వామి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవాలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. ఉన్నదని మా దేవరకొండ మాజీ సర్పంచ్ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ చిలువేరు కాశీనాథ్ అన్నారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతన కార్యనిర్వాహన కమిటీ ఎన్నిక పదవి ప్రమాణ స్వీకారం తోపాటు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేవాలయాలు జ్ఞానం కోసం,మానసిక ప్రశాంతతకు నెలవుగా ఉంటాయని తెలిపారు. గతంలో దేవాలయాలలో ధూప దీప నైవేద్యాలకు ఎంతోమంది భూదానాలు గోదానాలు చేసి ఉపాసకులుగా ఉండేవారని అన్నారు. దేవాలయాల పరిరక్షణకు ఒక నిర్దిష్టమైన ఆర్థిక నిధి ఉండాలని ,దేవాలయ పరిరక్షణ, నిర్వహణకు ఉపయోగపడుతుంది పేర్కొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి 45 రోజుల దీక్ష మహత్యమును తెలిపారు.



# దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 2026- 28 సంవత్సరానికి గాను నూతన కమిటీ ప్రమాణ స్వీకారం బుధవారం దేవాలయంలో జరిగింది. అధ్యక్షులుగా నక్క వెంకటేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు శ్రీనివాస్ ( డిష్), కోశాధికారిగా తాడూరు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయగా 33 మంది ని కమిటీ లో తీసుకున్నట్లు మాజీ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు చిలువేరు చంద్రమౌళి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నక్క వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో కలిసి పనిచేస్తానని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం చరిత్ర ఎంతో ఉందని కోరిన కోరికలు తీర్చే దేవాలయంగా ప్రసిద్ధికెక్కిందని తెలిపారు. దేవరకొండ పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ చిలువేరు కాశీనాథ్ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా ఎన్నిక కావడంతో ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మునిసిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాష, ఏపీ కృష్ణ, చిలివేరు కాశీనాథ్, సోమ నరేందర్ ,బొడిగ రవీందర్ గౌడ్, మురళీధర్ గౌడ్, పగిడిమర్రి రఘురాములు ,సిరందాసు కృష్ణయ్య, చీదళ్ళ వెంకటేశ్వర్లు ,తాడిశెట్టి గిరిధర్ భీష్మాచారి సంగిశెట్టి జోత్స్న తదితరులు పాల్గొన్నారు.



# చిలువేరు కాశీనాథ్ ను సన్మానించిన అయ్యప్ప స్వామి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవాలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. ఉన్నదని మా దేవరకొండ మాజీ సర్పంచ్ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ చిలువేరు కాశీనాథ్ అన్నారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతన కార్యనిర్వాహన కమిటీ ఎన్నిక పదవి ప్రమాణ స్వీకారం తోపాటు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేవాలయాలు జ్ఞానం కోసం,మానసిక ప్రశాంతతకు నెలవుగా ఉంటాయని తెలిపారు. గతంలో దేవాలయాలలో ధూప దీప నైవేద్యాలకు ఎంతోమంది భూదానాలు గోదానాలు చేసి ఉపాసకులుగా ఉండేవారని అన్నారు. దేవాలయాల పరిరక్షణకు ఒక నిర్దిష్టమైన ఆర్థిక నిధి ఉండాలని ,దేవాలయ పరిరక్షణ, నిర్వహణకు ఉపయోగపడుతుంది పేర్కొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి 45 రోజుల దీక్ష మహత్యమును తెలిపారు.

# బాన్సువాడలో ఆహార భద్రత అధికారి ఆకస్మిక తనిఖీలు

### నిబంధనలు ఉల్లంఘించిన వారికి హెచ్చరిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాన్సువాడలోని పలు హోటళ్లు, రిటైల్ దుకాణాల్లో ఆహార భద్రత అధికారి జి. విక్రమ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో అపరిశుభ్రంగా నిల్వ చేయడం, ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు వాడటం గుర్తించి నిర్వాహకులను ఆహార భద్రత అధికారి తీవ్రంగా హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది వ్యక్తిగత శుభ్రత లోపించింది. అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాల, హైదరాబాద్‌కు పంపించారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా ఫీూా చట్టం-2006 ప్రకారం చర్యలు తీసుకుంటారు. హోటళ్లు, దుకాణాల యజమానులు పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది శుభ్రత పాటించాలని, రిటైల్ వ్యాపారులు ఫీూాా× లేబులింగ్ నిబంధనలు తప్పక పాటించాలని ఆహార భద్రత అధికారి ఆదేశించారు.




# భారతి ఫౌండేషన్ విద్యాసంస్థలకు విశిష్ట సేవలను అందించింది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని స్థానిక పీఎమ్ శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ వేములవాడ పాఠశాల యందు భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ ఫేర్వెల్ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి హాజరై విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి కర్‌్యులర్ కో-కరిక్యులర్ ఎక్స్ట్రా కల్చర్ కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో విద్యార్థులకు చేర్చడంలో గత పది సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ద్వారా 65 పాఠశాలలో విశిష్టమైన సేవలు అందించి వారి సేవా కాలం పూర్తయినందున వేరే జిల్లాలకు వెళుతున్నందున వారికి సంస్థకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బన్నాజీ, జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య ఉపాధ్యాయులు బొజ్జ కృష్ణ మేడారం హరికృష్ణ పి సత్యనారాయణ పి. రవీందర్ రావు,వి. బాలరాజు, యాదగిరి, మాధవి ,రాధిక, సరళ, సరిత, సుచరిత, సునీత, సవిత, బాబు రాజు భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రణీత్ స్కూల్ కోఆర్డినేటర్ మెంటర్ ప్రవీణ్ పాల్గొన్నారు అనంతరం భారతీయ ఎయిర్టెల్ ప్రతినిధులను ఘనంగా శాలువా కప్పి సన్మానించి మెమెంటో అందజేశారు.



# చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా దొండేటి మల్లారెడ్డి నియామకం

### ఘనంగా సన్మానించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన దొండేటి మల్లారెడ్డిని బుధవారం టీపీసీసీ సభ్యులు మరియు కొండమల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దొండేటి మల్లారెడ్డికి శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో దొండేటి మల్లారెడ్డి కీలక పాత్ర పోషించాలి. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ఆయన కృషి చేయాలి," అని ఆకాంక్షించారు. చందంపేట మండల ప్రజల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ, పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. మల్లారెడ్డి నాయకత్వంలో చందంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత పుంజుకుంటుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణపై బీఎల్ఓ లు, బీఎల్ఏ ల ప్రత్యేక సమన్వయ సమావేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ ఎస్ ) మరియు రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏ ఎస్ ) సమన్వయంతో పనిచేయాలని దేవరకొండ తహశీల్దార్ ఈ. సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు.స్థానిక ఎం.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన దేవరకొండ మండల పరిధిలోని బీఎల్ఓలు మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బీఎల్ఏల ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**సమావేశంలో వెల్లడించిన ముఖ్య అంశాలు:**

కొత్త ఓటర్ల నమోదు: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరినీ (ముఖ్యంగా యువతను) ఓటర్లుగా నమోదు చేసేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తులను స్వీకరించాలి.?తప్పుల సవరణ: ఓటరు కార్డులలో పేర్లు, వయస్సు, ఫొటోలు, చిరునామా వంటి వివరాల్లో తప్పులుంటే ఫారం-8 ద్వారా సరిచేయాలి.?జాబితా ప్రక్షాళన: మరణించిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు మరియు ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు ఉన్నట్లయితే, నిబంధనల ప్రకారం ఫారం-7 ద్వారా వాటిని ఓటరు జాబితా నుండి తొలగించాలి.?సమన్వయం: రాజకీయ పార్టీల ప్రతినిధులు (బీఎల్ఏ ఎస్ ) తమ పరిధిలోని అర్హులైన ఓటర్ల వివరాలను బీఎల్ఓల దృష్టికి తీసుకువచ్చి, పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి.పోలింగ్ కేంద్రాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో ప్రతి



ఇంటినీ క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను తహశీల్దార్ ఆదేశించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు జాబితా సవరణ అత్యంత కీలకమని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.?ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సిబ్బంది, మండల సూపర్ వైజర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దేవరకొండ నియోజకవర్గంలో స్పెషల్ ఇంటెన్సివ్

(సర్ -2026) కార్యక్రమం ఓటరు జాబితా సవరణపై అవగాహన.

**దేవరకొండ నీలగిరి వార్త**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు మరియు నల్లగొండ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ సూచనల మేరకు, దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=-2026)' కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా బూత్ లెవెల్ అధికారులు ( బి ఎల్ ఓ లు) మరియు రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ, అవగాహనా సదస్సులు నిర్వహించారు.

**ప్రధానాంశాలు:**

ఇంటింటి సర్వే: జూన్ 25, 2026 నుండి జూలై 24, 2026 వరకు బి ఎల్ ఓ లు ప్రతి ఇంటికి తిరిగి, ఓటరు వివరాలు మరియు ఫోటోలతో కూడిన రెండు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారు.?ఫారాల నింపడం: ఓటర్లు తమ వివరాలతో పాటు తల్లి, తండ్రి, తాత లేదా నాయనమ్మల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి తిరిగి బి ఎల్ ఓ లకు అందజేయాలి. ఈ ఫారాలు నింపి ఇవ్వని వారి పేర్లు ఓటరు జాబితా నుండి తొలగించబడే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరడమైనది.

సవరణలు తొలగింపులు: మరణించిన వారు, డబుల్ ఓట్లు ఉన్నవారు మరియు శాశ్వతంగా వలస వెళ్లిన వారిని గుర్తించి తొలగిస్తారు.



**ముఖ్యమైన తేదీలు:**

జూన్ 25 - జూలై 24, 2026: ఇంటింటికి తిరిగి ఫారాల పంపిణీ మరియు సేకరణ.
జూలై 31, 2026: ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ.జూలై 31 - ఆగస్టు 30, 2026: అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు మరియు నూతన ఓటరు నమోదు కోసం దరఖాస్తుల స్వీకరణ.
ఆగస్టు 31 - సెప్టెంబర్ 28, 2026: క్లెయిమ్స్ విచారణ మరియు నోటీసుల పరిష్కారం.అక్టోబర్ 01, 2026: తుది ఓటరు జాబితా ప్రచురణ.

**అధికారుల విజ్ఞప్తి:**

ప్రస్తుత జాబితాలో తల్లిదండ్రులు తాతామామ్మల వివరాలు లేని ఓటర్లు, నిబంధనల ప్రకారం ఎన్నికల కమిషన్ సూచించిన 12 రకాల ధృవీకరణ పత్రాలలో ఏవైనా రెండు జత చేసి సమర్పించాలి. వీటిని ఈఆర్ఓ పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారు.

ఈ ప్రక్రియను విజయవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పూర్తి సహకారం అందించాలని దేవరకొండ ఈఆర్ఓ ఆర్డిఓ శ్రీమతి పి. పద్మ ప్రియ కోరారు.?ఈ సమావేశంలో దేవరకొండ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, తహసీల్దార్లు, సూపర్ వైజర్లు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదంతో మునుగోడులో ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధమే...

## మునుగోడు రాజకీయాల్లో కొత్త ఆశాకిరణం...

## ప్రజా సేవతో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఈ ఎల్ వి భాస్కర్..

## విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పనే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు

## పార్టీ అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధమంటున్న ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ ఈ యల్ వి భాస్కర్

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి జూన్ 22**





మునుగోడు నియోజకవర్గ రాజకీయాల్లో ప్రస్తుతం ఒక పేరు ప్రజల మధ్య విస్తృతంగా వినిపిస్తోంది. అదే ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్. ఎలాంటి రాజకీయ పదవి లేకపోయినా ప్రజల సమస్యలపై స్పందించడం, విద్యార్థులకు అండగా నిలవడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ఆయన ప్రజల మన్ననలు పొందుతున్నారు. మునుగోడు బిడ్డ తెరటుపల్లి గడ్డపై పుట్టిన బీసీ బిడ్డగా సాధారణ కుటుంబం నుంచి వచ్చిన భాస్కర్, సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతే తన ధ్యేయమని చెబుతున్నారు. ముఖ్యంగా పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న కృషి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుత్యంలో ప్రభుత్వ పాఠశాలలకు బస్సులు అందజేయడం, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు ల్పించడం వంటి కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన తెచ్చాయి. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా ఎదగాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న భాస్కర్, విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని విశ్వసిస్తున్నారు.విద్యతో పాటు యువత ఉపాధి అవకాశాలపై కూడా ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. చదువుకున్న యువత నిరుద్యోగులుగా మిగిలిపోకూడదని, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలని ఆయన అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి అవకాశాలు పెరిగితేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని చెబుతున్నారు.మరోవైపు ప్రజా సమస్యల విషయంలోనూ భాస్కర్ చురుకుగా వ్యవహరిస్తున్నారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, విద్య, వైద్యం వంటి సమస్యలపై స్పందిస్తూ ప్రజలకు అండగా



నిలుస్తున్నారు. అధికారులను కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి కావడం ఆయనకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది.?ఈ నేపథ్యంలో భాస్కర్ రాజకీయ ప్రవేశంపై కూడా చర్చ జరుగుతోంది. దీనిపై స్పందించిన ఆయన, "నాకు పదవులపై ఆసక్తి లేదు. ప్రజా సేవే నా లక్ష్యం. విద్య, ఉద్యోగం, ఉపాధి కల్పన ద్వారా యువత భవిష్యత్తును మార్చాలనేది నా సంకల్పం. ప్రజల ఆశీర్వాదం, పార్టీ నాయకత్వం అవకాశం కల్పిస్తే మునుగోడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ప్రజల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాను" అని పేర్కొన్నారు.?మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి, ఉపాధి, విద్య, వైద్య రంగాలకు కొత్త దిశను చూపాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్న భాస్కర్‌కు రోజురోజుకూ ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైన ఆయన భవిష్యత్తులో మునుగోడు రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయని స్థానికంగా చర్చ జరుగుతోంది.?ప్రజల మధ్య ఉండి, ప్రజల సమస్యలకే ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న భాస్కర్ ప్రయాణం ఇప్పుడు మునుగోడు రాజకీయాల్లో ఆసక్తికర చర్చగా మారింది. ప్రజా సేవను ఆయుధంగా చేసుకుని ముందుకు సాగుతున్న ఆయనకు భవిష్యత్తు రాజకీయంగా ఎలా ఉండబోతుందో

# దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్ కి సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మారుపాకుల సురేష్ గౌడ్ ని యూత్ కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్ కి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నూతన అధ్యక్షుడి నాయకత్వంలో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం కోసం తామంతా అంకితభావంతో పనిచేస్తామని వారు పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మూడవత్ సాగర్ నాయక్, పులిజాల వెంకటయ్య, దుబ్బ చరణ్, కొర్ర మహేందేర్, రేగటి వంశీ, జెల్లల విష్ణు, జరుపుల రతన్, పిరాటి సైదులు గౌడ్, గొడుగు రమేష్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యూరియా బుకింగ్ యాప్ ను రద్దు చేయాలి .

## రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం..

**గట్టుప్పల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జూన్ 24:**

యూరియా బుకింగ్ యాప్ ను రద్దుచేసి పాత పద్ధతిలోనే రైతులకు యూరియా పంపిణీ చేయాలని రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం మాట్లాడుతూ రైతులు ?నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోకుండా అరికట్టి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని కోరారు. పెంచిన కాంప్లెక్స్ ఎరువుల ధరలను తగ్గించి , సబ్సిడీపై ఎరువులను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రైతుల పెట్టుబడి సాయం కు అందించే రైతు భరోసా ను పంట సాగుకు ఉపయోగపడే విధంగా వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు. నా బర్డ్ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలను ఇచ్చి, రెండు లక్షల లోపు పెండింగ్ లో ఉన్న రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చాపల మారయ్య ,?వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్ , రైతు సంఘం మండల అధ్యక్షుడు ముసుకు బుచ్చిరెడ్డి , ఖమ్మం రాములు,?చేనేత రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం , ప్రజాసంఘాల నాయకులు పెదగాని నరసింహ ,?ఖమ్మం రాములమ్మ , పర్సగొని రాములు ,తోటి రాములు , దూడల నరసింహ , తదితరులు పాల్గొన్నారు




# గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది:

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

గిరిజనులు, ఎరుకలు, యానాదులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లు కల్పించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని గిరిజన ఎమ్మెల్యేల బృందం కలిసి ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, గిరిజనులు, ఎరుకలు, యానాదుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు. ఎస్టీ రిజర్వేషన్ల ద్వారా వేలాది మంది గిరిజన యువతకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు లభించాయని తెలిపారు.రిజర్వేషన్లు అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న బస్సు యాత్ర ద్వారా గిరిజన సమాజ చరిత్ర, వారి హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు.గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, భవిష్యత్తులో కూడా గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని గిరిజన ప్రజలకు పిలుపునిచ్చారు.



# జగదీశ్వర్ గౌడ్ జన్మదినోత్సవ వేడుకల్లో అన్నదానం, పండ్ల పంపిణీ ..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి ఐకానిక్ పర్సనాలిటీ, టీపీసీసీ జనరల్ సెక్రటరీ, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్‌లోని వివేకానంద ఆశ్రమంలో అన్నదాన మహా సేవ, పండ్ల పంపిణీ మరియు కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. “మానవ సేవే మాధవ సేవ అనే మహోన్నత స్ఫూర్తితో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనాథ చిన్నారులు, వృద్ధాశ్రమ వాసులకు అన్నదానం పండ్ల పంపిణీ చేసి వారి ముఖాల్లో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ తనయుడు వైభవ్ కృష్ణ,అభిషేక్ గౌడ్ పాల్గొని, వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ వ్యవస్థాపకులు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ మాట్లాడుతూ వి. జగదీశ్వర్ గౌడ్ విశిష్ట నాయకత్వం మరియు ప్రజాసేవా ప్రయాణాన్ని కొనియాడారు. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిగా, శేరిలింగంపల్లికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన వ్యక్తిత్వంగా, ప్రజాసేవను రాజకీయాల కంటే గొప్ప బాధ్యతగా భావించే నాయకుడిగా జగదీశ్వర్ గౌడ్ నిలిచారని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, శేరిలింగంపల్లి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. హ్యాట్రిక్ కార్పొరేటర్‌గా, ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండే నాయకుడిగా ప్రజల ప్రేమాభిమానాలను సంపాదించుకున్నారని కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా, మహిళలకు ధైర్యంగా, పేద ప్రజలకు భరోసాగా, పార్టీ కార్యకర్తలకు మార్గదర్శిగా నిలుస్తున్న జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం సేవ, సమర్పణ, నిబద్ధతకు ప్రతిరూపమని పేర్కొన్నారు. నాయకత్వం అంటే పదవి కాదు ప్రజల కోసం నిలబడే ధైర్యం ప్రజల



మనసుల్లో స్థానం సంపాదించే వ్యక్తిత్వం అదే వి. జగదీశ్వర్ గౌడ్ అని యలమంచి ఉదయ్ కిరణ్ అన్నారు. ఈ కార్యక్రమం ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన ఒక మహోన్నత నాయకుడికి అంకితమైన సేవా నివాళిగా నిలిచింది. ప్రజల ప్రేమ, విశ్వాసాలను తన బలంగా మార్చుకుని ముందుకు సాగుతున్న జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్,గిరి,నడిమింటి కృష్ణ,అమర్నాథ్, మూర్తి, సాంబశివరావు, బాలకృష్ణ,రంగారావు,వల్లభనేని సత్యనారాయణ,నాగేశ్వరరావు,భాస్కర్ గౌడ్,రాంచందర్ గౌడ్,రవి కుమార్,శేఖర్ గౌడ్,నర్సారెడ్డి,సురేష్,కామినేని శ్రీనివాస్ ,శ్రీకాంత్,శరత్,వంశీ,ప్రవీణ్,రత్నాచారి,నవీన్,సత్య,మురళి,భార్గవ్,శ్రీరామ్,అశోక్,వినోద్,నందు,అంజి,గోపి,శశి,రమేష్,గోపాల్ ,సన్ని,శివ,రాజేష్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జననేత జగదీశ్వర్ గౌడ్ జన్మదిన సందర్భంగా రక్తదానశిబిరం,ఫ్రీ మెడికల్ క్యాంపు..

**మియాపూర్ నీలగిరి వార్త..**

టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్ బి ఆర్ అపార్ట్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నేపల్లి సాంబశివ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపు, రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా జగదీశ్వర్ గౌడ్ తనయుడు యువ నాయకులు యూత్ అడ్వైజర్ వైభవ్ కృష్ణ గౌడ్ విచ్చేసి కార్యక్రమం ప్రారంభించారు. అభిమానులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల కోసం నిరంతరం తపిస్తూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జననేత జగదీశ్వర్ గౌడ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బెజవాడ రామ్మోహన్ రావు,రాగం మల్లిఖార్జున యాదవ్, సఫారి సత్యనారాయణ, దొడ్డసాంబశివరావు, నడిమింటీ కృష్ణ, రాచమల్ల భాస్కర్ గౌడ్ ,బాలరాజ్ ముదిరాజ్ ,శేఖర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,కావూరి ప్రసాద్,అమరేందర్ రెడ్డి,మూర్తి, కనకమామిడి నరేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తాండ్ర రామచందర్ గౌడ్ ,రవికుమార్ గౌడ్,బాబు గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్,గిరి బాబు,అమరేందర్ రెడ్డి,శివ ,యాదగిరి,రమేష్ యాదవ్,భరత్,సాయి కృష్ణ, కామినేని వాసు, ఆర్ బి ఆర్ నరసింహ, మన్నే విజయ్ ముదిరాజ్, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, కె రాంబాబు, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.






# మైనంపల్లికి మద్దతుగా కాంగ్రెస్ నేత బట్టు క్రాంతి కిరణ్ వ్యాఖ్యలు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

ఆనంద్‌బాగ్‌లోని మైనంపల్లి హనుమంతరావు క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బట్టు క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంతరావుపై బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. నమర్థవంతమైన నాయకుడిగా గుర్తించి గతంలో బీఆర్‌ఎస్ పార్టీ మైనంపల్లి హనుమంతరావుకు నగర అధ్యక్ష పదవిని అప్పగించడంతో పాటు ఎమ్మెల్యే టికెట్ కూడా ఇచ్చిందని గుర్తు చేశారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో పార్టీకి 99 డివిజన్ల విజయాన్ని అందించిన నాయకుడు ఇప్పుడు ఎలా రౌడీ అవుతాడని ప్రశ్నించారు. సచివాలయ నిర్మాణం, దళిత బంధు, ఈ-రేస్ తదితర అంశాల్లో జరిగిన అక్రమాలపై మైనంపల్లి హనుమంతరావు ప్రశ్నిస్తే, బీఆర్‌ఎస్ నాయకులు క్రిశాంక్, ఎమ్మెల్యే వివేకానందలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. గతంలో తమ అవసరాలు, పదవుల కోసం మైనంపల్లి వద్దకు వెళ్లిన నాయకులే ఇప్పుడు ఆయనపై విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి ప్రజా సేవ చేసిన నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అని కొనియాడారు. దశాబ్దకాలంగా ఉద్యమకారులను మోసపూరిత హామీలతో మభ్యపెట్టి, ఇప్పుడు మళ్లీ తీయటి మాటలతో ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మైనంపల్లి హనుమంతరావుపై మాట్లాడే ముందు నోరు అదుపులో



పెట్టుకోవాలని హెచ్చరించిన ఆయన, తెలంగాణ ఉద్యమం నుంచి ప్రజల కోసం పోరాడిన నాయకులుగా ఈ విషయాన్ని చెబుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పార్థసారథి, సంతోష్, జీఎన్‌వీ సతీష్ కుమార్, శ్రీకాంత్, ప్రవీణ్, అరుణ్, సయ్యద్ మబ్బు, నవీన్, రాజు, సుబ్బరాజు, శ్రీనివాస్, షేక్ అన్వర్, మహమ్మద్ హుమ్మర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిలో చీరల పంపిణీ కార్యక్రమం విజయవంతం

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరిలో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి అనే మహిళ ఎంతో చురుకుగా వ్యవహరిస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి తన వంతు సహాయ సహకారాలు అందించారు. లబ్ధిదారులకు చీరల పంపిణీ ప్రక్రియలో ఆమె స్వచ్ఛందంగా సేవలందించి, కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. సమాజ సేవ పట్ల ఆమె చూపిన అంకితభావాన్ని పలువురు అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు అవసరమైన వారికి తోడ్పాటును అందిస్తాయని నిర్వాహకులు తెలిపారు.




# పుట్టుకతోనే కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఒక నెల చిన్నారికి రోబోటిక్ పైలోప్లాస్టీ సర్జరీ

**కర్నూలు యశోద హాస్పిటల్స్ ఘనత..**

**కర్నూలు నీలగిరి వార్త..**

కర్నూలు, ఆంధ్రప్రదేశ్, 24 జూన్ 2026: యశోద హాస్పిటల్స్ యూరాలజీ విభాగం వైద్యులు, కిడ్నీ పనితీరు తగ్గిపోయి, హైడ్రోనెఫ్రోసిస్ (హెచ్ డీ ఎన్) తో పాటు లెఫ్ట్ పెల్వి-యురేటెరిక్ జంక్షన్ అబ్‌స్ట్రక్షన్ అనే కిడ్నీ సమస్యతో బాధపడుతున్న నెల వయసున్న మగ శిశువుకు అత్యంత క్లిష్టమైన రోబోటిక్-అసిస్టెడ్ పైలోప్లాస్టీ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. కిడ్నీ , మూత్రనాళం కలిసే చోట అడ్డంకి ఏర్పడటం వల్ల మూత్రం సరిగ్గా బయటకు రాక, కిడ్నీ వాపుకు గురైన స్థితిలో శిశువును హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. దీనివల్ల కిడ్నీ పనితీరు కూడా దెబ్బతింది. సర్జరీకి ముందు క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత, నిపుణులైన యూరాలజీ బృందం జనరల్ అనస్థీషియా ఇచ్చి చిన్నారికి రోబోటిక్ లెఫ్ట్ పైలోప్లాస్టీ సర్జరీని నిర్వహించారు. ఈ మినిమల్లీ ఇన్వేసివ్ రోబోటిక్ విధానంలో, మూత్రం వెళ్లే దారిలో అడ్డుపడిన ఇరుకైన భాగాన్ని తొలగించి, డీజే స్టెంట్ పై అత్యంత కచ్చితత్వంతో మూత్రం సాఫీగా బయటకు వెళ్లేలా దారిని పునర్నిర్మించారు. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా సర్జరీ విజయవంతంగా పూర్తయింది, అలాగే ఆపరేషన్ తర్వాత చిన్నారి చాలా త్వరగా కోలుకున్నాడు. ఈ కేసు గురించి కర్నూలు యశోద హాస్పిటల్స్ డాక్టర్. మల్లికార్జున రెడ్డి ఎన్ (సీనియర్ కన్సల్టెంట్ యూరాలజీ & రోబోటిక్ సర్జన్, మరియు క్లినికల్ డైరెక్టర్) మాట్లాడుతూ, “పుట్టుకతో వచ్చే పెల్వి-యురేటెరిక్ జంక్షన్ అబ్‌స్ట్రక్షన్ అనేది శిశువులలో మూత్ర విసర్జనకు అడ్డంకిగా మారే అత్యంత సాధారణ కారణాలలో ఒకటి. దీనికి చికిత్స చేయకుండా వదిలేస్తే, క్రమంగా కిడ్నీ పనితీరు దెబ్బతింటుంది. చాలా చిన్న వయసు పిల్లల్లో కూడా ఈ రోబోటిక్-అసిస్టెడ్ పైలోప్లాస్టీ సర్జరీ ఎంతో కచ్చితత్వంతో పాటు, చిన్న కోతలు, తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పి మరియు త్వరగా కోలుకునేలా చేస్తుంది. ముందస్తుగా వ్యాధిని గుర్తించడం , సకాలంలో చికిత్స అందించడం ద్వారా కిడ్నీ పనితీరును కాపాడవచ్చు మరియు అలాంటి పిల్లలు ఆరోగ్యంగా పెరిగేలా చేయవచ్చు” అని వివరించారు. అంతే కాకుండా , ఈ నెల వయసున్న శిశువుకు విజయవంతంగా చికిత్స అందించడం అనేది పీడియాట్రిక్ రోబోటిక్ యూరాలజీలో వస్తున్న ఆధునిక పురోగతిని, అలాగే అత్యాధునిక టెక్నాలజీతో పుట్టుకతో వచ్చే అత్యంత క్లిష్టమైన యూరాలజీ సమస్యలను పరిష్కరించడంలో యశోద హాస్పిటల్స్‌కు ఉన్న నైపుణ్యాన్ని తెలియజేస్తుంది” అని అన్నారు.

హాస్పిటల్‌లో ఉన్నన్ని రోజులు చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆరు వారాల తర్వాత స్టెంట్‌ను తొలగించడానికి మరల ఫాలో-అప్‌కు రావాలని వైద్యులు సూచించి, శిశువును పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేశారు. యశోద హాస్పిటల్స్ లోని యూరాలజీ విభాగం, అత్యాధునిక టెక్నాలజీ మరియు మల్టీడిసిప్లినరీ




విధానంతో పెద్దలు మరియు చిన్నపిల్లల యూరాలజీ సమస్యలకు అత్యుత్తమ రోబోటిక్ మరియు మినిమల్లీ ఇన్వాసివ్ సర్జరీ సేవలను అందిస్తుంది.

# పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన సర్పంచ్:

**మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్:**

**రామడుగు:నీలగిరి వార్త.**

రామడుగు మండలంలోని కొరటపెల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను గ్రామ సర్పంచ్ మేకల మహేశ్వరి ప్రభాకర్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ (ఎన్.జి.ఆర్.ఎస్) నిధుల ద్వారా గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి గ్రామ ప్రజల తరుపున సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం పది లక్షల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేయడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామము అభివృద్ధి కోసం అనేక నిధులు తెచ్చి గ్రామంన్నీ అభివృద్ధి చేస్తామని గ్రామ అభివృద్ధి కోసమే మేము కష్టపడుతామని గ్రామాన్ని జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయితీ గా పేరు తీసుకరవడమే మా లక్ష్యంగా పని చేస్తున్నామని వారు తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న మా దృష్టికి తీసుకరవలని వాటిని పరిష్కరించే విధంగా పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. (ఎన్.జి.ఆర్.ఎస్) నిధుల కేటాయింపు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.




# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం.

**డీ ఎం డహెచ్ ఓ మధుసూదన్**

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 24: నీలగిరి వార్త.**

లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని పరీక్ష చేయించిన వారు, చేసిన వారు, ప్రోత్సహించిన వారు, శిక్షార్హులు అవుతారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు,జిల్లాలో ప్రస్తుతం 14 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని ఇందులో ఐదు ప్రభుత్వాధీనంలో 9 ప్రైవేట్ సెంటర్లో పనిచేస్తున్నాయని తెలిపారు లింగ నిర్ధారణ పరీక్షల నిరోధంపై దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలు చేయకూడదని లింగ నిద్దరణ పరీక్ష నిషేధ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు అలా చేసిన చేయించి ప్రోత్సహించిన వారికి మూడేళ్లు జైలు శిక్షతోపాటు రూపాయలు 50 వేల జరిమానా విధిస్తారని ఆచరించారు ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే 944 0 586 98 2,నంబరుకు లేదా 630 323 9891 నంబరుకు వాట్సప్ చేయాలని , తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ అనీషా బేగం గైనకాలజిస్టు, డాక్టర్ సురేందర్ పీడియాట్రిషన్, సోషల్ వర్కర్లు, డెమో శ్రీదేవి మొదలగు వారు పాల్గొన్నారు.



# పేకాట రాయుళ్ల అరెస్ట్: జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవు - ఎస్సై

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్ళపూడి మండలం, అన్నదేవరపేట గ్రామ శివారులోని ఓ బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై టి. రామకృష్ణ తన సిబ్బందితో కలిసి ఆ ప్రదేశంలో ఆకస్మిక దాడి చేశారు.ఈ దాడుల్లో నిందితుల నుండి రూ. 16,100 నగదును52 పేకముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ముదయ్య, సురేష్, ఫణి కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జూదం ఆడే వారిపై ఎస్సై తీవ్ర హెచ్చరికఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ.. "ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును జూదానికి అలవాటుపడి పోగొట్టుకోవద్దు. బహిరంగ ప్రదేశాల్లో పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో ఎవరైనా జూదం ఆడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయండి" అని హెచ్చరించారు. అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు...

**మంత్రాలయం, జూన్ 24 (నీలగిరి వార్త)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపును మంగళవారం రోజున శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, జోషి ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఇరవై ఒక్క రోజులకు గాను మూడు కోట్ల డెబ్బై రెండు లక్షల నలభై వేల ఐదు వందల ముప్పై రూపాయలు.. కాయిన్స్,పదకొండు లక్షల రెండు వేల ఐదు వందలు.. కరెన్సీ,మూడు కోట్ల అరవై ఒక్క లక్షల నలభై వేల ముప్పై రూ .. బంగారు,అరవై ఏడు గ్రాములు.. వెండి, ఐదు వందల పదకొండు గ్రాములు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్కూల్ కి మనువాడ ఉపసర్పంచ్ కొడుకు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సర్కార్ బడికే జై కొట్టిన ఉప సర్పంచ్ జనగాం జితేందర్ హరిత దంపతులు ఉపసర్పంచ్ ని అభినందించిన సర్పంచ్ గోవర్ధన్ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మనువాడ ఉపసర్పంచ్ జనగాం జితేందర్ హరిత దంపతులు తమ కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. తమ కుమారుడు అర్జున్ ను మనువాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 2వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇది ప్రచారం కోసం చేసిన పని కాదని, గ్రామ ప్రజల్లో నమ్మకం కలిగించేందుకని అన్నారు. బడి మూతపడితే గ్రామ భవిష్యత్తుకే నష్టమని తెలిపారు గ్రామంలో మిగతా వాళ్ళు అందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకోవాలి అని తెలిపారు. ఇచ్చట పాఠశాల హెచ్ఎం రామచంద్రం వార్డ్ మెంబర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కు సన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి లో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ని సన్మానించిన కార్యక్రమంలో కైలాస్ శ్రీనివాస్ రావ్ మాజీ మున్సిపల్ చైర్మన్ తెలంగాణ ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ రీజినల్ చైర్మన్ శనిశెట్టి గౌరీశంకర్, కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య యువజన అధ్యక్షులు పెన్సిల్వార్ శ్రీకాంత్ లు పాల్గొన్నారు.



# భారతదేశపు అతిపెద్ద యానిమేషన్ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం ..






## చరిత్ర సృష్టించిన 'మహాప్రభు జగన్నాథ్'

**హైదరాబాద్ నీలగిరి వార్త ..**

అచంచలమైన భక్తి, అత్యాధునిక సినిమా కళల అద్భుత మేళవింపుతో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ 'మహాప్రభు జగన్నాథ్' అధికారిక ట్రైలర్‌ను పూజ్య శ్రీ ఇంద్రేష్ ఉపాధ్యాయ మహారాజ్ జీ చేతుల మీదగా ఆవిష్కరించారు. ఒడిశాలోని కటక్‌లో ఆయన నిర్వహిస్తున్న శ్రీమద్ భాగవత కథ సందర్భంగా ఈ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ట్రైలర్‌ను 10,000 మందికి పైగా భక్తుల ముందు ప్రదర్శించారు. భారతదేశంలో ఇప్పటివరకు ఓ యానిమేషన్ చిత్ర ట్రైలర్ ఆవిష్కరణను ఇంతమంది సమక్షంలో చేయటం ఇదే తొలిసారి.జగన్నాథునిపై రూపొందించిన మొట్టమొదటి పాన్-ఇండియా యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్‌గా 'మహాప్రభు జగన్నాథ్', ప్రాచీన వారసత్వాన్ని పిల్లలకు ఆసక్తికరంగా, సులభంగా అర్థమయ్యేలా చేయడానికి ప్రపంచ స్థాయి యానిమేషన్‌ను ఉపయోగించుకుంది.నిర్మాత , ఏలే యానిమేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు దుర్గా ప్రసాద్ దలై మాట్లాడుతూ "మా ట్రైలర్ చూస్తున్నంత సేపూ పదివేల హృదయాలు భక్తితో స్పందించడాన్ని చూడటం మాటల్లో వర్ణించలేని అనుభవం కలిగించింది. భారతీయ వారసత్వాన్ని ప్రపంచ స్థాయి యానిమేషన్ తో మిళితం చేసినప్పుడు అది కుటుంబంలోని చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరినీ ఎంతగానో కదిలిస్తుందని ఈ అద్భుతమైన స్పందన నిరూపిస్తుంది. మన మూలాలను రాబోయే తరానికి సజీవంగా అందించడానికే మేము ఈ చిత్రాన్ని రూపొందించాము అని అన్నారు. పోగో ఛానల్ టీవీ సిరీస్ 'జై జగన్నాథ్' సాధించిన అఖండ విజయం స్ఫూర్తితో, ఈ ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రంను ఎలె యానిమేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై దుర్గా ప్రసాద్ దలై నిర్మించారు. ఈ చిత్రానికి దర్శకుడు శ్రీపద్ వార్ఘేడ్కర్. స్క్రీన్‌ప్లే, సంభాషణలను పల్లవి శర్మ అందించగా, ఒక దైవిక స్పర్శను జోడిస్తూ అవిరల్ కుమార్ సంగీతాన్ని అందించారు.దేశవ్యాప్తంగా 'మహాప్రభు జగన్నాథ్' చిత్రం హిందీ, ఒడియా మరియు తెలుగు భాషలలో జూలై 10న సినిమా హాళ్లలో విడుదల కానుంది.

# శాకాహార ర్యాలీని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

శాఖాహారమే అమృతహారం

భారీ వాహనాలతో ప్రచారం

నిర్వహించిన సహకార జనులు

బస్టాండ్ వద్ద మానవహారం

శాఖాహారం మాత్రమే దైవత్వానికి చేరువ చేస్తుంది మున్సిపల్ చైర్పర్సన్

**దేవరకొండ నీలగిరి వార్త**

మూగ జీవాలను రక్షిద్దాం శాఖాహారం భుజిద్దాం పిరమిడ్ జగతిని ప్రపంచవ్యాప్తం చేద్దామని నినాదంతో దేవరకొండ పట్టణానికి విచ్చేసిన ధ్యాన మహాసభల శాఖాహార ర్యాలీని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు బుధవారం స్థానిక గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జండా ఊపి ప్రారంభించారు .ఈ సందర్భంగా ర్యాలీ దేవరకొండ పట్టణ పురవీధుల గుండా ప్రచార రథాలతో బయలుదేరగా సాయంకాలం బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో ధ్యానజనులు మాస్టర్స్ తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంతువులను చంపే హక్కు ఎవరికీ ఉందని మూగజీవాలను రక్షిద్దాం కాపాడుదాం అంటూ హింసను విడనాడి అహింస మార్గంలో అందరూ వెళ్లాలని తెలిపారు. జాతీయ అహింసా ధ్యాన మహాసభలు నిర్వహించుకునే వేళ గ్రామ గ్రామాన ప్రచార రథాలతో శాకాహార ర్యాలీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పిరమిడ్ జగతిని ముందుకు తీసుకెళ్తూ మొదటగా తాను మారుతూ తన కుటుంబాన్ని మారుస్తూ వ్యవస్థ ద్వారా శాఖాహార ప్రపంచం వైపు అడుగులు వేయాలని ఆమె తెలిపారు. ఆనాడు స్వాతంత్రం కోసం స్వాతంత్ర ఉద్యమం



సాగిందని నేడు శాఖాహారం కోసం మరొక శాకాహార ఉద్యమాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మార్పు ద్వారానే మనలోని హింసా మార్గం రూపుమాపుకుంటూ అహింస తో ఆరోగ్యాలను సంస్కరించుకునేటువంటి అవకాశం శాకాహారం ద్వారానే ఉందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద వివిధ మాస్టర్స్ పాడిన పాటలు పట్టణ ప్రజలను ఆకట్టుకోగా భారీ వాహనాలతో ప్రచార రథాలను పట్టణంలో సందడి చేశాయి. ఈ కార్యక్రమంలో ఆచార్య శ్రీనివాస్ దివ్య, జె. సతీష్ బాబు, పద్మావతి రామాంజనేయులు, గందె కృష్ణయ్య పుష్పమ్మ, కర్నాటి వెంకటేష్ కవిత, కోర్ర శాంతి రవి, గుండు వెంకటేష్ జ్యోతిలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామివార్ల కళ్యాణం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గంగాపుత్రుల ఆధ్వర్యంలో శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకుని కళ్యాణంలో పాల్గొన్నారు.అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో భక్తులు, గంగపుత్రులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోగా, భక్తి గీతాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గంగపుత్రు లు, స్థానిక ప్రజలు, మహిళలు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ మాధవి రాజు,నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ పీర్ మహమ్మద్ , గంగపుత్ర సంఘం సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర



పరిశయ్య, పంపరి దేవయ్య,కూర దేవయ్య, గంగపుత్ర యూత్ అధ్యక్షులు కూర దేవేందర్, కూర బాలరాజు, పంపరి గోపాల్ , కూర లచ్చయ్య,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినికి ట్రిపుల్ ఐటీలో సీటు

మండలంలో ప్రథమ స్థానం సాధించిన తేజస్వినికి మరో ఘన విజయం

**తాండూర్:నీలగిరి వార్త:**

తాండూర్ జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని ఎనగందుల తేజస్విని ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి మరోసారి ప్రతిభ చాటిందని తాండూర్ మండల విద్యాధికారి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దుర్గం శ్రీనివాస్ తెలిపారు.మార్చి 2026లో నిర్వహించిన ఎస్ఎస్‌సీ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో 560 మార్కులు సాధించి తాండూర్ మండల స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్న తేజస్విని, తాజాగా విడుదలైన ట్రిపుల్ ఐటీ ప్రవేశ ఫలితాల్లో సీటు సాధించడం పాఠశాలకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.చౌటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పోచంపల్లి గ్రామానికి చెందిన తేజస్విని ఈ విజయంతో గ్రామంతో పాటు పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిందన్నారు.ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి జీవితంలో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ స్కూల్ కి మనువాడ ఉపసర్పంచ్ కొడుకు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సర్కార్ బడికే జై కొట్టిన ఉప సర్పంచ్ జనగాం జితేందర్ హరిత దంపతులు ఉపసర్పంచ్ ని అభినందించిన సర్పంచ్ గోవర్ధన్ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మనువాడ ఉపసర్పంచ్ జనగాం జితేందర్ హరిత దంపతులు తమ కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. తమ కుమారుడు అర్జున్ ను మనువాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 2వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇది ప్రచారం కోసం చేసిన పని కాదని, గ్రామ ప్రజల్లో నమ్మకం కలిగించేందుకని అన్నారు. బడి మూతపడితే గ్రామ భవిష్యత్తుకే నష్టమని తెలిపారు గ్రామంలో మిగతా వాళ్ళు అందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకోవాలి అని తెలిపారు. ఇచ్చట పాఠశాల హెచ్ఎం రామచంద్రం వార్డ్ మెంబర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడలో ఆహార భద్రత అధికారి ఆకస్మిక తనిఖీలు

**నిబంధనలు ఉల్లంఘించిన వారికి హెచ్చరిక**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాన్సువాడలోని పలు హోటళ్లు, రిటైల్ దుకాణాల్లో ఆహార భద్రత అధికారి జి. విక్రమ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో వండిన ఆహారాన్ని రిఫ్రిజిరేటర్‌లో అపరిశుభ్రంగా నిల్వ చేయడం, ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు వాడటం గుర్తించి నిర్వాహకులను ఆహార భద్రత అధికారి తీవ్రంగా హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది వ్యక్తిగత శుభ్రత లోపించింది. అనుమానిత ఆహార నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాల, హైదరాబాద్‌కు పంపించారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా ఖీూా చట్టం-2006 ప్రకారం చర్యలు తీసుకుంటారు.హోటళ్లు, దుకాణాల యజమానులు పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది శుభ్రత పాటించాలని, రిటైల్ వ్యాపారులు ఖీూూా× లేబులింగ్ నిబంధనలు తప్పక పాటించాలని ఆహార భద్రత అధికారి ఆదేశించారు.




# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: పోలీసుల అవగాహన సదస్సు

**కరీంనగర్ జూన్ 24నీలగిరి వార్త:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్'లో భాగంగా దుర్శెడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీసు శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖాన్, కార్పొరేటర్ రవీందర్, ఎస్సై లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఘనంగా శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామివార్ల కళ్యాణం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని గంగాపుత్రుల ఆధ్వర్యంలో శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి అమ్మవార్లను పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకుని కళ్యాణంలో పాల్గొన్నారు.అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా శ్రీ గంగా పార్వతి రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ తంతు నిర్వహించారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో భక్తులు, గంగపుత్రులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసిపోగా, భక్తి గీతాలు, మంగళ వాయిద్యాల నడుమ జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. గంగపుత్రులు, స్థానిక ప్రజలు, మహిళలు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ మాధవి రాజు,నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్ మెంబర్ పీర్ మహమ్మద్ , గంగపుత్ర సంఘం సొసైటీ అధ్యక్షులు పంపరి శంకర్, సంఘం అధ్యక్షులు కూర పరిశయ్య, పంపరి దేవయ్య,కూర దేవయ్య, గంగపుత్ర యూత్ అధ్యక్షులు కూర దేవేందర్, కూర బాలరాజు, పంపరి గోపాల్ , కూర లచ్చయ్య,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారతి ఫౌండేషన్ విద్యాసంస్థలకు విశిష్ట సేవలను అందించింది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని స్థానిక పీఎమ్ శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ వేములవాడ పాఠశాల యందు భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ ఫేర్వెల్ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి హాజరై విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి కర్కులర్ కో-కరిక్యులర్ ఎక్స్ట్రా కల్చర్ కార్యక్రమాలకు పూర్తిస్థాయిలో విద్యార్థులకు చేర్చడంలో గత పది సంవత్సరాలుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ద్వారా 65 పాఠశాలలో విశిష్టమైన సేవలు అందించి వారి సేవా కాలం పూర్తయినందున వేరే జిల్లాలకు వెళుతున్నందున వారికి సంస్థకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బన్నాజీ, జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య ఉపాధ్యాయులు బొజ్జ కృష్ణ మేడారం హరికృష్ణ పి సత్యనారాయణ పి.రవీందర్ రావు,వి. బాలరాజు, యాదగిరి, మాధవి ,రాధిక, సరళ, సరిత, సుచరిత, సునీత, సవిత, బాబు రాజు భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రణీత్ స్కూల్ కోఆర్డినేటర్ మెంటర్ ప్రవీణ్ పాల్గొన్నారు అనంతరం భారతీయ ఎయిర్టెల్ ప్రతినిధులను ఘనంగా శాలువా కప్పి సన్మానించి మెమెంటో అందజేశారు.



# పర్ధన్ గూడా పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఏజెన్సీ డిప్యూటీ డీఈవో గోడం చందన్

**నీలగిరి వార్త:**

కాగజ్‌నగర్ మండలంలోని పర్ధన్ గూడా గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాలలో ఏజెన్సీ డిప్యూటీ డీఈవో గోడం చందన్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, బోధనా విధానం మరియు విద్యార్థుల ప్రతిభను ఆయన పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు.విద్యార్థుల ప్రతిభను చూసి డిప్యూటీ డీఈవో గోడం చందన్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న ఉపాధ్యాయురాలు జీవా కిరీటను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలలో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పీఎంఆర్సీ ఏసీఎంవో పూర్కా ఉద్దవ్, కాగజ్‌నగర్ ఏటీడీవో, స్థానిక ఉపాధ్యాయురాలు జీవా కిరీట పాల్గొన్నారు.



# జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కు సన్మానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి లో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి ని సన్మానించిన కార్యక్రమంలో కైలాస్ శ్రీనివాస్ రావ్ మాజీ మున్సిపల్ చైర్మన్ తెలంగాణ ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు, ఆర్యవైశ్య మహాసభ రీజినల్ చైర్మన్ శనిశెట్టి గౌరీశంకర్, కామారెడ్డి పట్టణ ఆర్యవైశ్య యువజన అధ్యక్షులు పెన్సిల్వార్ శ్రీకాంత్ లు పాల్గొన్నారు.



# రాజ్యాధికార సమర భేరి పోస్టర్ ఆవిష్కరణ.

**జయశంకర్ భూపాలపల్లి.జూన్ 24: ( ప్రజాక్రాంతి )**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో జూలై 5న నిర్వహించనున్న "రాజ్యాధికార సమరభేరి" సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రవి పటేల్ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల అభ్యున్నతి కోసం రాజ్యాధికారమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఆ పోరాటానికి మద్దతుగా నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి సభకు భూపాలపల్లి జిల్లా నుంచి పెద్ద ఎత్తున ప్రతా ఈ సభకు హాజరై తమ మద్దతు తెలియజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అనేక మంది త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, అయితే ప్రస్తుతం కొందరి చేతుకులు మోటపోతుల సమ్మయ్య, మడే సంతోష్, జినుకల శ్రీను, అశోక్, కృష్ణ ప్రశాంత్, శ్రీపతి, భద్రయ్య, రంజిత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**డిడబ్ల్యూవో రమాదేవికి వినతిపత్రం అందజేసిన కేవీపీఎస్ నేత దుర్గం దినకర్**

**వైద్య శిబిరాలు, మరమ్మత్తులు, తాగునీరు, విద్యుత్ కల్పించాలని డిమాండ్**

**నీలగిరి వార్త: ఆసిఫాబాద్ 24 జూన్ 2026**

ఆసిఫాబాద్ నూతన విద్యా సంవత్సరం 2026-27 ప్రారంభమైన నేపథ్యంలో జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ బుధవారం గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి జిల్లా అధికారి రమాదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా దుర్గం దినకర్ మాట్లాడుతూ జిల్లాలోని అనేక ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలో కనీస సౌకర్యాల లేమితో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు విషజ్వరాలు, సీజనల్ వ్యాధులు సోకకుండా అన్ని పాఠశాలలు, హాస్టళ్లలో క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. జిల్లాలోని కొన్ని ఆశ్రమ పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని, వర్షాల కారణంగా విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టి సురక్షితమైన వాతావరణంలో విద్యను అందించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కొన్ని పాఠశాలలు, హాస్టళ్లలో తాగునీరు మరియు విద్యుత్ సౌకర్యాలు పూర్తిస్థాయిలో లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని విద్యాసంస్థల్లో నిరంతర తాగునీరు, విద్యుత్ సరఫరా కల్పించాలని కోరారు.అలాగే జిల్లాలో నిర్మాణంలో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాల భవనాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని దుర్గం దినకర్ విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రానికి వెలుగులు... కార్మిక వాడలకు చీకట్లు...!

**మణుగూరు పీవీ కాలనీలో విద్యుత్ సంక్షోభంచిన్న గాలివానకే గంటల తరబడి పవర్ కట్**

**నిద్రలేని రాత్రులతో గనుల విధులకు కార్మికులు**

**ముందస్తు చర్యల్లో సింగరేణి యాజమాన్యం వైఫల్యమా..?**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

రాష్ట్రానికి వెలుగులు అందించే సింగరేణి కార్మికుల ఇళ్లలో మాత్రం చీకట్లు రాజ్యమేలుతున్నాయి. మణుగూరు సింగరేణి ఏరియాలోని పీవీ కాలనీలో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతుండటంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. చిన్నపాటి గాలివానకే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో కాలనీ వాసులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల కాలంలో వరుసగా మూడోసారి ఇదే పరిస్థితి నెలకొనడంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రాత్రంతా విద్యుత్ లేక ఉక్కపోతతో నిద్రపట్టకపోవడంతో కార్మికులు మరుసటి రోజు తగిన విశ్రాంతి లేకుండానే గనుల విధులకు హాజరుకావాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు మరింత ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు చెబుతున్నారు.వర్షాకాలం ప్రారంభానికి ముందే విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన సింగరేణి యాజమాన్యం, సంబంధిత అధికారులు తగిన ముందస్తు చర్యలు తీసుకోలేదని కార్మికులు విమర్శిస్తున్నారు. తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారంపై నిర్లక్ష్య వైఖరి కొనసాగుతోందని ఆరోపిస్తున్నారు."రాష్ట్రానికి వెలుగులు పంచే కార్మికుల ఇళ్లు చీకట్లో మగ్గడం బాధాకరం. విద్యుత్ అంతరాయాలకు శాశ్వత పరిష్కారం చూపి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలి" అని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.విద్యుత్ సమస్యలపై సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి, వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి.

# శివాజీనగర్ 11వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం

కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఉపసర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ

**తాండూర్:నీలగిరి వార్త:**

తాండూర్ గ్రామపంచాయతీ పరిధిలోని శివాజీనగర్ 11వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను ఉపసర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించేందుకు ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు సభ్యుడు ఉప్పుట్ల దుర్గాచరణ్, 9వ వార్డు సభ్యుడు సింగారపు శ్రీధర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# OAKLEY School ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు

**నీలగిరి వార్త:,గోదావరిఖని:**

గంగా నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓక్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బుధవారం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి విద్యే మూలాధారమని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణతో పాటు ఆధునిక విద్యను అందించాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే జీవితంలో విజయాలను సాధించగలరని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక పాల్గొన్నారు



# విద్యాశాఖ కార్యాలయమా..? లేక విశ్రాంతి కేంద్రామా..?

11:30 దాటినా కార్యాలయంలో కనిపించని మండల విద్యాశాఖ అధికారి

విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు తప్పని నిరీక్షణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లానీలగిరి వార్త:జూన్ : 24**




మణుగూరు మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో అధికారుల పనితీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజలకు సేవలు అందించాల్సిన మండల విద్యాశాఖ అధికారి ఉదయం 11:30 గంటలు దాటినా కార్యాలయ ంలో అందుబాటులో లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ఉపాధ్యాయు లు, విద్యార్థుల తల్లిదండ్రులు గంటల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది .ప్రభు త్వ కార్యాలయాలకు నిర్ణీత సమయాలు ఉన్నప్పటికీ, బాధ్యతాయు తమైన పదవిలో ఉన్న అధికారి కార్యాలయ ంలో లేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వారికి సరైన సమాచారం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వాపోతున్నారు. "ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు సమయపాలన పాటించకపోతే సాధారణ ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయాల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర రజక కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన పర్లపెల్లి నాగరాజు..

**జమ్మికుంట, నీలగిరి వార్త: జూన్ 24..**



తెలంగాణ రాష్ట్ర రజక (వాషర్‌మెన్) కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ డా. దాసరిరాజు అజయ్ కుమార్ ను కరీంనగర్ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ పర్లపెల్లి నాగరాజు ,బుధవారం హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్లపెల్లి నాగరాజు, మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా ప్రారంభం చేసి రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పని చేసిన వారి పని తీరును గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అజయ్ కుమార్ ను తెలంగాణ రాష్ట్ర రజక (వాషర్మెన్) కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. వారు రజక సంక్షేమం మరియు అభివృద్ధి కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రజక వర్గాల సంక్షేమానికి ఆయన మరింత కృషి చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పర్లపెల్లి నాగరాజు, ఆకాంక్షించారు..

# విద్యా హక్కుల చట్టానికి తూట్లు పొడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు...!!!

పేద విద్యార్థుల ఉచిత విద్య హక్కును కాలరాస్తున్న యాజమాన్యాలు...?

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు...!!!

హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేస్తా -- న్యాయవాది కర్నే రవి హెచ్చరిక...!!!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:) జూన్ : 24**

మణుగూరు మండలంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యా హక్కుల చట్టం (ఆర్ టి ఈ -2009) అమలును నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి ఆరోపించారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పలు కీలక అంశాలను వెల్లడించారు. భారత రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కు ప్రకారం 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలికకు ఉచిత, నిర్బంధ విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు గుర్తింపు పొందిన విద్యాసంస్థలపై ఉందని ఆయన పేర్కొన్నారు .2022 సంవత్సరంలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు, అనాథలు, ప్రమాదాలు లేదా అనారోగ్య కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు, ఒంటరి తల్లిదండ్రుల పిల్లలకు ఉచిత విద్య అందిస్తామని మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు అప్పటి విద్యాశాఖ అధికారుల సమక్షంలో హామీ ఇచ్చాయని గుర్తుచేశారు. మండల పరిధిలోని 16 ప్రైవేట్ పాఠశాలలు ప్రతి ఏడాది కనీసం ఐదుగురు అర్హులైన పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తామని ఒప్పందాలు చేసుకున్నప్పటికీ, ఇప్పటి వరకు వాటి అమలులో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులను పక్కనపెట్టి ఉపాధ్యాయులు, బస్సు డ్రైవర్లు, క్లీనర్ల పిల్లలను చూపిస్తూ ఉచిత విద్య అందిస్తున్నట్లు రికార్డులు సృష్టించడం విచారకరమన్నారు. ఈ విషయాన్ని పలుమార్లు మండల విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యా హక్కుల చట్టాన్ని అమలు చేయడంలో విఫలమైన పాఠశాల యాజమాన్యాలపై, బాధ్యులైన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి అందుతున్న ప్రలోభా లు, బహుమతుల కారణంగానే కొందరు అధికారులు మౌనం పాటిస్తున్నారనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. అర్హులైన నిరుపేద విద్యార్థులకు న్యాయం జరిగేలా త్వరలోనే తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం (PIL)



దాఖలు చేయనున్నట్లు కర్నే రవి వెల్లడించారు. విద్య ప్రతి చిన్నారి రాజ్యాంగబద్ధ హక్కు అని, ఆ హక్కును కాలరాసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మణుగూరు ఏజెన్సీ ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కుల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, లేనిపక్షంలో న్యాయపోరాటం ద్వారా బాధ్యులను నిలదీస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఖని లెక్చరర్ వడ్లూరి కిరణ్ కు కు డాక్టరేట్





**నీలగిరి వార్త:, గోదావరిఖని:**

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి మరియు కామర్స్ గెస్ట్ ఫ్యాకల్టీ వడ్లూరి కిరణ్ కుమార్ కు రాజస్తాన్ లోని జ్యోతి విద్యాపీఠ్ వారు పీ. హెచ్ డీ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) పట్టాను ప్రదానం చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో బ్యాంకింగ్ మరియు ఇన్సూరెన్స్ సేవలు అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందినందుకు ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా మరియు అధ్యాపక బృందం కిరణ్ కుమార్ ను అభినందించి శాలువాతో సన్మానించారు. ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి అయిన వి. కిరణ్ కుమార్ అకడమిక్స్ లో పీ. హెచ్ డీ లాంటి ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు మరిన్ని మెళుకువలు, నైపుణ్యాలను నేర్పించవచ్చుని, అలాగే విద్యార్థులకు పరిశోధన పద్ధతులు నేర్పించవచ్చని ప్రిన్సిపాల్ తన సందేశంలో పేర్కొన్నారు.

# గురుకుల విద్యార్థులకు ఫ్రిడ్జ్ అందజేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్......






## గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వం పెల్లి సతీష్ సారధ్యంలో.

**నీలగిరి వార్త:గోదావరిఖని:**

రామగుండం మహిళ గురుకుల కళాశాలలో విద్యార్థుల సౌకర్యం కోసం దాహార్తిని తీర్చడానికి వాటర్ ఫ్రిడ్జ్ అవసరమని గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్, రామగుండం గురుకుల పేరెంట్స్ కమిటీ నాయకులు కళాశాల ప్రిన్సిపాల్ రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి మేయర్ మహంకాళి స్వామి కి, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ మేడం కి ఈతెలుపగా వారు స్పందించి రామగుండం గురుకుల కళాశాలకు వాటర్ ఫ్రిజ్ ను అందించారు వాటర్ ఫ్రిజ్ ను ఈరోజు రామగుండం గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ తేజస్విని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరీ కమిటీ గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కవ్వంపల్లి సతీష్ ఫ్రిజ్ ను కళాశాలలో ఏర్పాటుచేసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ రామగుండం మేయర్ మహంకాళి స్వామి గారి సహకారంతో శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ని కలిసి కళాశాల అభివృద్ధి కోసం అనేక రకాల సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నామని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ మనసున్న మా రాజు అని కళాశాల ప్రాంగణమంతా చెట్ల పొదలతో ఉందని తెరపడంతో కళాశాల ప్రాంగణం అంతా పరిశుభ్రంగా ఉండేవిధంగా చూశారని పిల్లల నీటి సౌకర్యం కోసం మిషన్ భగీరథ వాటర్ పైప్లైన్ వేశారని రోడ్డు నిర్మాణం కోసం గుంతలు లేకుండా మట్టితో రోడ్డును వేశారని కళాశాలకు కుట్టు మిషన్లు అందించారని విద్యార్థుల సౌకర్యం కోసం వారి దృష్టికి వెళ్లిన సమస్యలు అన్ని పరిష్కరిస్తున్నారని విద్యార్థులకు చల్లని నీరు అందించాలని కోరగా రామగుండం కార్పొరేషన్ ద్వారా వాటర్ ఫ్రిజ్ ను అందించారని విద్యార్థిల సౌకర్యం కోసం నిరంతరం కృషి చేస్తున్న రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి మేయర్ మహంకాళి స్వామి కీ అడిషనల్ కలెక్టర్ రామగుండం కమిషనర్ అరుణశ్రీ మేడం కి ధన్యవాదాలు తెలిపారు టెండర్ పూర్తి కాగానే విద్యార్థుల సమస్య ను దృష్టిలో ఉంచుకొని కళాశాల కు ఫ్రిడ్జ్ ను అందించిన కార్పొరేషన్ తేజస్విని నీ కాంట్రాక్టర్లు రాజేష్, విక్రమ్ లను అభినందించారు ఈ కార్యక్రమంలో రామగుండం కళాశాల రజిత, రజిత మేడం గార్ల తో పాటు రామగుండం గురుకుల కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ దుర్గం ఉషారాణి మురళి, వైస్ చైర్మన్ మాధవి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, కోశాధికారి అంజలి, నాయకులు కన్నం సంపత్ ,శైలజ, సంధ్యారాణి, రజిత,జ్యోతి, నవీన ,కళ్యాణి , ప్రియాంక , కళాశాల ఉపాధ్యాయులు . నర్మదా, పావని,రజిత, అరుణ , మాధవి,సునీత, మానస, జ్యోతి, మహేశ్వరి , ఐశ్వర్య, . లావణ్య, . సమత, శ్రీలత మాధవి రాజేశ్వరి, సరస్వతి ,అమృత ,. సరిత, సాజిత, ఐశ్వర్య ,నిర్మల ,శ్రీదేవి, సుకన్య ఇందిర, తో పాటు , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలోని డ్రైనేజీలను మరమ్మత్తులు చేయాలని, పూడిక తీయాలని, ఎలాంటి చెత్తా లేకుండా క్లీనింగ్ చేయాలి

**ఇంచార్జ్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి కౌన్సిలర్లు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని డ్రైనేజీ లను వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తులు చేయాలని, పూడిక తీయాలని, ఎలాంటి చెత్తా లేకుండా క్లీనింగ్ చేయాలని ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ గా వ్యవహరిస్తున్న టిపిఓ కి వినతి పత్రం అందజేసిన బీజేపీ కౌన్సిలర్ల బృందం. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ గత వర్షా కాలంలో వరదల వల్ల పాడైన డ్రైనేజీ లను మరమ్మత్తు చేయించాలని, కొద్ది పాటి వర్షాలకు నీరు రోడ్డుపై కి రాకుండా పెద్ద పెద్ద డ్రైనేజీలలో పూడిక తీయించాలని, చుట్టు పేరుకు పోయిన గడ్డి తీసివేయాలని అంతే కాకుండా ప్రతి డ్రైనేజీ క్లీనింగ్ చేయించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. అవసరం అయిన చోట కల్వర్టు ల నిర్మాణం చేపట్టి రోడ్డుపైకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పకడ్బందీ చర్యలు తీసుకోక పోతే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని నివారణ చర్యలు సాధ్యమైనంత తొందరగా చేపట్టాలని అన్నారు.

# దివ్యాంగ బాధిత కుటుంబానికి రాజన్న సిరిసిల్ల జిల్లా దివ్యాంగుల చిట్టి సంఘం తరుపున ఆర్థిక సాయం 25 కిలోల బియ్యం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా దివ్యాంగుల చిట్టి సంఘం తరుపున ఆర్థిక సాయం 25 కిలోల బియ్యం వితరణ దివ్యాంగ మిత్రుడైన పిస్కా కర్ణాకర్ తండ్రి అయిన కనుకయ్య మరణించినారు కావున వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ 25 కేజీల బియ్యం మరియు 2000 రూపాయలను ఆర్థిక సహాయం రాజన్న సిరిసిల్ల జిల్లా దివ్యాంగుల చిట్టి సంఘం తరుపున అందించడం జరిగింది. రాజేష్ రాజేందర్ రాము హరి ప్రసాద్ మన్మోహన్ రవి పరశురాములు రవి మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డికి కేసుల నుండి ఊరట





**మూడు క్రిమినల్ కేసులు కొట్టివేత**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా 2023 సంవత్సరంలో నిర్వహించిన ప్రజా ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో నమోదైన మూడు క్రిమినల్ కేసులను హైదరాబాద్ నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు కొట్టివేసింది. ప్రజల ఆస్తులు, రైతుల భూములు మరియు పట్టణ వాసుల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహించిన ధర్నాలు, బతుకమ్మ కార్యక్రమాలు, వంటా వార్పు, ర్యాలీలు తదితర ప్రజాస్వా మ్య నిరసన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంకటర మణ రెడ్డి పాల్గొని ప్రజలకు మద్దతు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆయనపై నమోదైన మూడు కేసులను కోర్టు సమగ్రంగా పరిశీలించి, కేసుల్లో అభియోగాలను కొనసాగిం చేందుకు తగిన ఆధారాలు లేవని నిర్ధారించి వాటిని కొట్టివేసినట్లు న్యాయవా దులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్లు ఎల్. ప్రభాకర్ రెడ్డి, వై. రాములు మరియు టి. ఉదయ్ రాజ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ఆందోళనల్లో పాల్గొనడం నేరంగా పరిగణించలేమని, న్యాయస్థానం వాస్తవాలను పరిశీలించి న్యాయం చేసినట్లు తెలిపారు.

# ఈనెల 28 న చలో చేవెళ్ల-కొడంగల్ యాత్రను విజయవంతం చేద్దాం

**కళాకా రుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**






వేములవాడ పట్టణంలోని కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేముల వాడ నందు జరిగిన సమావేశం లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గాయకులు కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా" చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 28న 100 కార్లతో చేవెళ్ల టు కొడంగల్ యాత్రను తెలంగాణ ఉద్యమకారుల భారీ ర్యాలీ కార్యక్రమము నిర్వహించ నైనది 33 జిల్లల కళాకారుల విభాగం అధ్యక్షులు, కన్వీనర్లు, కో" కన్వీనర్లు, కోఆర్డినేటర్లు మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, కవులు, రచయితలు, గాయని గాయకులు, ఉద్యమకారులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతు గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మ గౌరవం సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ సమస్యల పై పోరడుతూ అనేక సాధస్సులు నిర్వహిస్తూ ఉద్యమ కారులతోపాటు కళాకారులను కూడా ముందుకు నడిపిస్తున్న తలంగాణ ఉద్యమకారుల ఫోరం ఒక్కటేనాని గుర్తుచేస్తూ జూన్ 28 ఆదివారం ఉదయం 10 గంటలకు చేవెళ్ల కు చేరుకోవాలి చేవెళ్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద నుండి 100 కార్లతో కొడంగల్ వరకు భారీ ర్యాలీ గా తరలి వెళ్లి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేస్తున్నాము కార్ల ర్యాలీ యాత్రలో ప్రతి ఒక్కరూ ఉద్యమకారులు కళాకారులు పాల్గొని విజయవంతం చేద్దాం అని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల విభాగం నాయకులు బొజ్జ కనుకయ్య కళాకారుల విభాగం న్యాయ సలహాదారు నేరెళ్ల తిరుమల గౌడ్ ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం అధ్యక్షులు బొడ్డు రాములు దక్షిణ తెలంగాణ కళాకారుల విభాగం అధ్యక్షులు వెన్నెమల్ల వెంకటేష్ రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వారల దేవయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ హనుమకొండ జిల్లా కన్వీనర్ నాగల సుధాకర్ వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ--డీఆర్డీఏ--ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య శిబిరం





**ఉద్యోగులు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఐకేపీ, డీఆర్డీఏ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి ప్రత్యేక ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. SERP & SRDS Election Insurance TPA Private Limited వారి సౌజన్యంతో, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 263 మంది ఉద్యోగులు పాల్గొని వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర స్థాయిలు (షుగర్), ఈసీజీ, 2డీ ఎకో, కంటి పరీక్షలు తదితర వైద్య పరీక్షలను నిపుణులైన వైద్యులు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్య సూచనలు, తదుపరి చికిత్సలపై సలహాలు అందించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ప్రజాసేవలో నిరంతరం కృషి చేస్తున్న ఉద్యోగులకు ఆరోగ్య పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు. విధి నిర్వహణలో పని ఒత్తిడి, ప్రయాణాలు, క్షేత్రస్థాయి బాధ్యతల మధ్య ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకో వాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణంలోనే వైద్య సేవలు అందించడం వల్ల ఉద్యోగులకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం కలుగుతుందని తెలిపారు .ఉద్యోగుల సంక్షేమం కోసం తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థ సీఈవో, రూరల్ డెవలప్ మెంట్ కమిషనర్ దివ్య దేవరాజన్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగుల ఆరోగ్యం, సంక్షేమం, సేవల సామర్థ్యం పరస్పరం అనుసంధానమై ఉన్నాయని, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెరిగి పనితీరు మెరుగుపడుతుందని అన్నారు. శిబిరాన్ని అదనపు కలెక్టర్ ఎన్.వి. గిరి, డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, అదనపు డీఆర్డీఓ విజయలక్ష్మి సందర్శించి వైద్య సేవల అమలును పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణలో ఎలక్షన్ కోఆర్డినేటర్ పవన్ కీలక పాత్ర పోషించారు. ఆరోగ్య శిబిరంలో యశోద ఆసుపత్రి వైద్య బృందంతో పాటు నిజామాబాద్‌కు చెందిన మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొని సేవలందించారు. ఉద్యోగుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడంతో పాటు, ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను తెలియజేయడంలో ఈ శిబిరం ఉపయోగకరంగా నిలిచిందన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ అనుబంధాలయమైన సిరోల్ ఆలయాల్లో కల్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**






రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాల యమైన మహబూబాబాద్ జిల్లా మండలం సిరోల్ శ్రీ శివాలయం మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో శ్రీ శివపార్వతుల కల్యాణం, అలివేలు మంగ--పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు, కల్యాణోత్సవ కార్యక్రమాల ను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అనుబంధ ఆలయాల పర్యవేక్షకులు జీ. శ్రీనివాస్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ సూగురి సురేష్, ఆలయ సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కల్యాణ మహోత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం, త్రాగునీటి సౌకర్యం, నీడ టెంట్లు, పారిశుధ్య ఏర్పాట్లు కల్పించడంతో పాటు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ అధికారులు, సూపరింటెంట్ శ్రీనివాస్ శర్మ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడగా, శివనామస్మరణలు, గోవింద నామసంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# జర్నలిస్టులకు మద్దతుగా బీసీ సంక్షేమ అనుబంధ సంఘం

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని కలెక్టర్ కు వినతి.. బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు.జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీని ప్రైవేట్ పాఠశాలలు ఇవ్వడం లేదు వెంటనే 100% రాయితీలు ఇచ్చే విధంగాచర్యలుతీసుకోవాలని ఈరోజు బీసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ , బీసీ యువజన సంఘం నాయకులు మాదాసు సంజీవ్ , బీసీ విద్యార్థి సంఘంనాయకులు కుటుంబ ఆదర్శ్ కలిశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వం జర్నలిస్టుల పిల్లలకు పూర్తి ఉచితవిద్యనుఅందించాలని ఆదేశాలు జారీ చేయగా దానికి అనుగుణంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ఇయ్యగా ప్రైవేట్ పాఠశాలలు పూర్తిస్థాయిలో ఫీజు మాఫీ చేయడం సాధ్యం కాదని 10 నుండి 20% మాత్రమే మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. సమాజానికి ఉపయోగపడే జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య ఎంతైనా అవసరం ఉంది కావున పూర్తిస్థాయి ఫీజులు మాఫీ చేసే విధంగా తమరు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగింది.



# కామారెడ్డి జిల్లా, జూన్ 24, 2026నీట్ పేపర్ లీకేజీ






## బాధిత విద్యార్థులకు సంఘీభావంగా కాంగ్రెస్...

## ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు..


ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సూచనలతో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నీట్ (చీజుజు) పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ ఘటనకు నిరసనగా బుధవారం భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులుమాట్లాడుతూ నీట్ ప్రశ్నపత్రం లీకేజీ దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందన్నారు.పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ పరీక్షల సంస్థ (చీూా) ఘోర వైఫల్యం చెందాయని విమర్శించారు .విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్షల్లో అవకతవకలు, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణల నేపథ్యంలో మానసిక ఒత్తిడికి గురై ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.విద్యార్థుల కుటుంబాల పట్ల తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటంకొనసాగిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి.ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి.ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి అన్ని విధాలా ఆదుకోవాలి.లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన జాతీయ పరీక్షల సంస్థ (చీూా) పనితీరుపై సమగ్ర సమీక్ష చేపట్టాలి.అని డిమాండ్ చేశారు.ఈ కొవ్వొత్తుల ర్యాలీలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, మాజీ డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, రాజా గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూమని బాలరాజ్, రెడ్డి నాయక్, రాంకుమార్, పాత దివ్య,నాగరాజ్ గౌడ్ ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనకదుర్గ దేవి ఆలయాన్ని దర్శించుకున్న కరీంనగర్ జిల్లా కన్స్యూమర్ ఫోరం అధ్యక్షులు

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతి నిధి

తెలంగాణ కన్స్యూమర్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పకిడి జీవన్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రం అయినటువంటి విజయవాడ ఇంద్రాకిలాద్రి స్వయంభు శ్రీ కనకదు ర్గాదేవి ఆలయాన్ని సందర్శించ డం జరిగింది కుటుంబంతో సహా ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఆహ్లాదాక రంగా ఉందన్నారు కృష్ణా నదిలో పుణ్యస్థనాలు చేసి ఇంద్రకీలా ద్రిపై ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది ఎంతో మహిమగల క్షేత్రాన్ని దర్శించడం చాలా ఆనందం గా ఉండ న్నారు ప్రజల అందరు సుఖసంతో షాలతో ఉండాలని కోరుకున్నారు..



# రాజారెడ్డి జనసేన ట్రస్టు ద్వారా పాఠశాలకు బెంచిలు డెస్కులు పంపిణీ








## ప్రధానోపాధ్యాయులు డి.టి.మోహన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఏర్పాటుచేసిన కె ఆర్ ట్రస్ట్ ద్వారా మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలకు బెంచీలతో పాటు డెస్క్ లు పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.టి.మోహన్ తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి తన తండ్రి పేరు మీద ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా పేద విద్యార్థుల కొరకు బెంచీలు డెస్కు మా పాఠశాలకు పంపినందుకు ఎమ్మెల్యే కె.వి.ఆర్ కు పాఠశాల తరఫున గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కేపీ.రాజారెడ్డి జనసేవ ట్రస్ట్ ద్వారా 1-5 తరగతులకు డెస్క్ లు (62)బెంచి లు పంపించారు.వారికి మా అక్కాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు డి.టి. మోహన్ మరియు సహా ఉపాధ్యాయులు వి.మోహన్, శ్రీనివాస్, కీర్తన, రజిత ట్రస్ట్ సభ్యులు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బొట్టు శీను కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..

సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పంచముఖి హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ దాసుజూ బొట్టు శ్రీనివాస్ మాతృమూర్తి అకాల మరణం వల్ల సంతాపం తెలియజేస్తూ బొట్టు శ్రీనునుమరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కారంగుల అశోక్ రెడ్డి సిడిసి చైర్మన్ పండ్ల రాజుమాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ బుజ్జి మాజీ కౌన్సిలర్ కోయల్కర్ కన్నయ్య మాజీ కౌన్సిలర్ విష్ణు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరామర్శించడం జరిగినది.



# హుజురాబాద్లో గంజాయి పట్టివేత ముగ్గురు యువకులు అరెస్ట్

హుజురాబాద్ రూరల్, జూన్ 24నీలగిరి వార్త

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని పరకాల క్రాస్ రోడ్ వద్ద గంజాయి తరలిస్తున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే హుజురాబాద్ ప్రాంతానికి చెందిన టేకుమట్ల రాజేష్, వరంగల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన రబ్బాని, షేక్ ఫరూక్ ముగ్గురు యువకులు మహారాష్ట్ర నుంచి గంజాయిని ఈ ప్రాంతంలో అమ్మడానికి తీసుకువచ్చే క్రమంలో పోలీసులు తనిఖీల్లో భాగంగా ముగ్గురు యువకులను పట్టుకున్నారు. వీరు వద్ద నుంచి సుమారు 110 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిపై వివిధ సెక్షన్లలో కేసు నమోదు చెయనైనాది కరుణాకర్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, హుజూరాబాద్ .

# మానవత్వం చాటుకున్న సదాశివనగర్ పోలీసులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అర్ధరాత్రి చీకటిలో దారితప్పిన ఓ తల్లికి సదాశివ నగర్ పోలీస్ నైట్ పెట్రోలింగ్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ఇసాక్, రంజిత్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు.

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ధర్మారావుపేట్ గ్రామ వీధుల్లో అర్ధరాత్రి చీకటిలో దారి తప్పిన ఓ తల్లికి ఆరాధన డయల్ 100 ద్వారా సదాశివ నగర్ పోలీసులకు చేరింది. వెంటనే స్పందించి వారు. ఆమెను ఆమె గమ్యస్థలానికి చేరువేశారు. మతిస్థిమితం సరిగా లేక సుమారు 60 ఏళ్ల వృద్ధురాలు అయోమయంగా తిరుగుతుందని సమాచారం పోలీసులకు అందింది నైట్ పెట్రోలింగ్ లో విధుల్లో ఉన్న కానిస్టేబుల్ లు ఇసాక్, రంజిత్ రెడ్డి ఒక క్షణం కూడా ఆలస్యం చేయలేదు. ఇది కేవలం ఒక ఫిర్యాదు కాకుండా ఓ తల్లి ఆపదలో ఉందని గ్రహించినవారు వెంటనే అప్రమత్తమయ్యారు. అక్కడికి చేరుకుని గాలించగా ముఖంపై గాయాలతో భయంతో వణికిపోతు కనిపించింది ఆ తల్లి. ఆమెను సదాశివనగర్ గ్రామానికి చెందిన కుర్ర సావిత్రిగా పోలీసులు గుర్తించారు. గాయాలతో ఉన్న ఆ తల్లిని వెంటనే దగ్గరికి తీసుకుని ఓదార్చి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. స్వయంగా దగ్గరుండి చికిత్స చేయించి ధైర్యం చెప్పారు. బాధ్యత అక్కడితో తీరిపోలేదని భావించిన ఆ పోలీసులు. సావిత్రి బంధువుల కోసం ఆరా తీశారు. ఎట్టకేలకు వారిని సంప్రదించి పూర్తి వివరాలు చెప్పి ఆమెను సురక్షితంగా వారి చెంతకు చేర్చారు. అర్ధరాత్రి వేళ గాయాలతో మాట సాయం చేసే దిక్కులేక ఒంటరిగా మిగిలిన ఆ వృద్ధురాలికి పోలీసులే కొడుకులై నిలిచారు.